ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 22-03- 2025 | సంపుటి: 15 , సంచిక: 352, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## సూక్ష్మ నీటిపారుదలకు

# నిధులు ఇవ్వండి



### కొత్తగా పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయండి
### ఆర్ఐడీఎఫ్ కింద మంజూరు చేయండి
### నాబార్డు చైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 21(ప్రజాకలం ప్రతినిధి):

గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్) కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నాబార్డు చైర్మన్ కేవీ షాజీని కోరారు. సూక్ష్మ నీటిపారుదల రంగానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారమిక్కడ సీఎం రేవంత్‌రెడ్డితో షాజీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సహకార సంఘాలను బలోపేతం చేయాలని, కొత్తగా మరికొన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస)ను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే స్వయం సహాయక సంఘాల మహిళల కోసం ప్రత్యేక పథకానికి రూపకల్పన చేయాలన్నారు. ఐకేపీ, గోదాములు, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి.. రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యం పెంచేందుకు సహకరించాలని సీఎం కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు పథకాల నిధులు మార్చి 31లోగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా నాబార్డు పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్ల నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని రేవంత్ సూచించారు. కొత్త పంచాయతీలకు అనుసంధానం పెంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలను ఏర్పాటు చేయాలని సీఎంని షాజీ కోరారు. వ్యవసాయ, నీటిపారుదల, తాగునీటి సరఫరా, పాడిపరిశ్రమ అభివృద్ధి, ఆయిల్‌పామ్, ఆహార శుద్ధి పరిశ్రమలు, ఉన్నత విద్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పశువైద్య కళాశాలల, పంట ఉత్పత్తుల సేకరణకు నాబార్డు సాయం చేస్తోందని షాజీ వెల్లడించారు.

**సీఎం రేవంత్‌తో హరీశ్‌రావు భేటీ**

శాసనసభ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అగ్రనేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ భేటీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ కూడా పాల్గొన్నారు. అసెంబ్లీలోని సీఎం చాంబర్ ఇందుకు వేదికైంది. దాదాపు అరగంటపాటు వీరి భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించింది. అయితే సికింద్రాబాద్ నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం పద్మారావు పిలిస్తే తాను వెళ్లానని సీఎంతో భేటీ అనంతరం మీడియాతో హరీశ్‌రావు అన్నారు. కాగా, సీఎం చాంబర్ నిండా విజిటర్లు ఉండడంతో 15 నిమిషాలు తామేమీ మాట్లాడలేక పోయామని పద్మారావుగౌడ్ తెలిపారు. భేటీ సందర్భంగా తన నియోజకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హైస్కూలు, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలని కోరామన్నారు. ఇదిలా ఉండగా.. నియోజకవర్గాల్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేల విషయంలో అధికారులు ప్రొటోకాల్ పాటించడంలేదని సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు.

తరువాయి 2వ పేజీలో...

## అభివృద్ధికి స్పీడ్ బ్రేకర్‌లా

# రేవంత్ పాలన



### బడ్జెట్‌లో అంకెల గారడీ తప్ప ఏమీ లేదు
### జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్
### బడ్జెట్‌పై చర్చలో బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 21(ప్రజాకలం ప్రతినిధి):

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పరుగులు తీసిన రాష్ట్ర ప్రగతి రథానికి రేవంత్‌రెడ్డి మార్క్ పాలన స్పీడ్ బ్రేకర్‌లా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. టాప్‌గేర్ నుంచి రాష్ట్రం క్రమక్రమంగా రివర్స్ గేర్‌లో పడే ప్రమాదం కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ మాయమాటలు ఎక్కువకాలం నిలవవని, వారి కుటిల నీతి ప్రజలకు అర్థమైందన్నారు. 'కాంగ్రెస్ నేత రాహుల్ దేశమంతా తిరుగుతూ మొహబ్బత్ కీ దుకాన్ (ప్రేమలు పంచే వేదికలు) అంటుంటే.. రేవంత్ తన పాలనతో నఫ్రత్ కా మకాన్ (విద్వేషపు ఇల్లు)గా మార్చారు. ఇందిరమ్మ రాజ్యం వస్తదంటే జనం ఏమో అనుకున్నరు. చివరికి ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు పునరావృతమవుతున్నాయి. 6 గ్యారంటీల అమలేమో గానీ.. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారు' అని హరీశ్ ధ్వజమెత్తారు. రేవంత్‌ను ఎన్నుకున్న ఒకే ఒక ఎర్రర్ కారణంగా టెర్రర్‌ను చవిచూపిస్తున్నారంటూ ఆక్షేపించారు. శుక్రవారం శాసనసభలో 2025-26 బడ్జెట్‌పై హరీశ్‌రావు మాట్లాడారు. "బడ్జెట్‌లోని 72 పేజీలు, 500 పేజీల పెన్‌డ్రైవ్‌లోని అంశాలన్నీ చదివాను. ఎన్నికల ముందు నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అని పిలుపునిచ్చి.. అధికారంలోకి రాగానే ముక్కు పిండి ఎల్ఆర్ఎస్ వసూలు చేస్తున్నారు. ఆ రోజు ప్రభుత్వ భూములను అమ్ముతుంటే.. భూములు పెద్దలిచ్చిన ఆస్తి అని, అమ్మవద్దని అన్నరు. ఇవాళ మాత్రం అమ్మేస్తున్నరు.

తరువాయి 2వ పేజీలో...

# నేటి నుంచే ఐపీఎల్



### ఈసారి కొత్త కొత్తగా.. ఐదు జట్లకు నూతన కెప్టెన్లు
### మారిన ఆటగాళ్లు, నిబంధనలు

కోల్‌కతా: ఏళ్లుగా వన్నె తరగని ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్‌కు నేడు తెర లేవనుంది. దాదాపు రెండు నెలలపాటు ఉర్రూతలూగించే ఈ లీగ్ మే 25న ఫైనల్‌తో ముగుస్తుంది. పది జట్లు మొత్తంగా 74 మ్యాచ్‌లు ఆడబోతున్నాయి. శనివారం నాటి ప్రారంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) జట్టుతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తలపడనుంది. గత సీజన్ల మాదిరిగా కాకుండా ఈసారి మాత్రం ఐపీఎల్ అభిమానులకు కాస్త విభిన్నంగా కనిపించనుంది. ఎందుకంటే.. కొన్నేళ్లుగా అలవాటు పడిన జట్లకు కాకుండా వేలం కారణంగా చాలా మంది ఇతర ఫ్రాంచైజీల తరఫున బరిలోకి దిగనున్నారు. అలాగే ఇప్పటికే కొనసాగుతున్న నిబంధనలకు తోడు మరికొన్నింటిని జత చేశారు. ముఖ్యంగా ఈ సీజన్ నుంచి బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడంతో పేసర్లు అత్యంత ప్రభావం చూపే అవకాశం ఉంది. మంచు ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అంపైర్ల అంగీకారంతో బంతిని మార్చే వెసులుబాటు కూడా ఉంది. అలాగే ఎత్తు వైడ్లు, ఆఫ్‌స్టంప్ ఆవల వైడ్లను తేల్చేందుకు డీఆర్ఎసను వినియోగించనున్నారు. ఈ మార్పులన్నీ కూడా మ్యాచ్‌లను రసవత్తరంగా మార్చేవే.

తరువాయి 2వ పేజీలో...

# సొరంగంలో ఉధృతంగా ఊట నీరు

### డీ వాటరింగ్ కోసం కొత్త మోటార్లు - ఐదు షిఫ్టుల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు



నాగర్‌కర్నూల్, మార్చి 21: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఊట నీటి ఉధృతి క్రమంగా పెరుగుతోంది. దీని వల్ల సహాయక చర్యల్లో అవాంతరాలు ఉత్పన్నమవుతాయి. దీంతో సొరంగంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ కనుగొనడం మరింత కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, ఆర్మీ, నేవీ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫలకు చెందిన ముఖ్యులు శుక్రవారం సమావేశమై సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల గురించి, ఇంకా తీసుకోవాల్సిన ముఖ్యమైన నిర్ణయాల గురించి చర్చించారు. రెస్క్యూ ఆపరేషన్ ఇంకా పూర్తి కాకపోవడానికి ప్రధానమైన కారణాలను విశ్లేషించారు. ప్లాస్మా కట్టర్లు, ర్యాట్‌హోల్ మైనర్స్‌తో పాటు సింగరేణి కార్మికులు నిరంతరం శ్రమించి టీబీఎం శకలాలను, మట్టిని బయటకు పంపించే ప్రయత్నాలను ముమ్మరం చేసిన క్రమంలో ఊట నీరు అధికంగా రావడం ప్రధానమైన సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే సొరంగంలో డీవాటరింగ్ కోసం నాలుగు స్టేషన్లు పని చేస్తుండగా అదనంగా కొత్త మోటార్లను బిగించే ప్రక్రియ ప్రారంభమైంది. సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సహాయక చర్యల్ని వేగవంతం చేయడానికి మూడు నుంచి ఐదు షిఫ్టులకు పెంచారు. సొరంగంలో 8 మంది చిక్కుకుపోగా.. ఇప్పటివరకు ఒకరి మృతదేహం లభ్యమైంది. ఇంకా ఏడుగురి ఆచూకీ కోసం తీవ్రంగా కష్టపడుతున్నారు. 24 గంటల పాటు నిర్విరామంగా శ్రమిస్తున్నప్పటికీ సొరంగం లోపల వాతావరణం అనుకూలించకపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతోంది.

తరువాయి 2వ పేజీలో...

## ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో..

# నోట్ల కట్టలు!



### అగ్నిప్రమాదంతో బయటపడ్డ గుట్టు
### హోలీ నాడు జస్టిస్ యశ్వంత్ వర్మ బంగ్లాలో అగ్నిప్రమాదం..
### ఈ నెల 14న ఘటన జరిగితే.. 21న వెలుగులోకి
### రూ.15-50 కోట్ల దాకా ఉంటుందంటూ కథనాలు

న్యూఢిల్లీ, మార్చి 21: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ బంగ్లాలో అగ్ని ప్రమాదం జరిగితే ఆర్పడానికి వెళ్లిన అగ్నిమాపక సిబ్బందికి ఆ ఇంట్లో కట్టలకొద్దీ నగదు కనిపించినట్టు వచ్చిన వార్త దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నెల 14 (హోలీ రోజు) రాత్రి 11.35 గంటల సమయంలో ఈ ప్రమాదం జరగ్గా.. డబ్బు కట్టలు బయటపడ్డ విషయం 21వ తేదీ దాకా బయటకు రాకపోవడం మిస్టరీగా మారింది. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో న్యాయమూర్తి ఊళ్లో లేరని సమాచారం. ఆయన కుటుంబసభ్యులు అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయగా.. సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి లోపలకు వెళ్లగా ఒక గదిలో కట్టల కట్టల నగదు కనిపించిందని.. ఆ డబ్బు రూ.15 కోట్ల దాకా ఉంటుందని కొన్ని వర్గాలు తెలపగా.. దొరికిన డబ్బు రూ.50 కోట్ల దాకా ఉంటుందని మరికొన్ని వర్గాలు చెబుతున్నాయి. వాస్తవంగా ఆ రోజు ఎంత డబ్బు బయటపడిందన్న విషయంపై అధికారిక సమాచారమేదీ లేదు. కాగా.. జడ్జి ఇంట్లో భారీ ఎత్తున నగదు బయటపడిన విషయాన్ని స్థానిక పోలీసులు ఉన్నతాధికారులకు చేరవేశారని.. వారి ద్వారా ఈ విషయం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నాకు తెలిసిందని సమాచారం. ఆయన దీన్ని తీవ్రంగా పరిగణించి కొలీజియం సమావేశం నిర్వహించగా.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం ఏకగ్రీవంగా ప్రతిపాదించినట్టు సమాచారం. అయితే.. జరిగిన ఘటన తీవ్రత నేపథ్యంలో కేవలం జడ్జి బదిలీతో సరిపెడితే అది న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను, ప్రజలకు న్యాయ వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తుంది కాబట్టి జస్టిస్ వర్మ రాజీనామా కోరాలని కొలీజియంలోని కొందరు సభ్యులు అభిప్రాయపడినట్టు తెలిసింది. ఒకవేళ ఆయన అందుకు నిరాకరిస్తే సీజేఐ ఆయనపై అంతర్గత విచారణ చేపట్టాలని కూడా సూచించినట్టు సమాచారం.

తరువాయి 2వ పేజీలో...



## 'బెట్టింగ్ యాప్' నిందితులకు

# 24 గంటల్లో నోటీసులు!

### సినీ, టీవీ ప్రముఖులకు ఇచ్చేందుకు రంగం సిద్ధం
### ఇప్పటికే పంజాగుట్టలో నమోదైన కేసులో 11 మందికి జారీ.. విచారణకు హాజరైన నలుగురు
### కేసును కొట్టేయాలంటూ హైకోర్టుకు యాంకర్ శ్యామల.. - 24న విచారణకు హాజరై సహకరించాలన్న ధర్మాసనం

హైదరాబాద్, మార్చి 21(ప్రజాకలం ప్రతినిధి):

బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వ్యవహారంలో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో 25 మంది ప్రముఖ సినీ, టీవీ నటులు, యూట్యూబర్లపై కేసులు నమోదైన నేపథ్యంలో వారికి మరో 24 గంటల్లో నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. అంతకుముందు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన మరో కేసులో 11 మంది ఉండగా.. వారిలో 8 మంది మియాపూర్ కేసులోని వారేనని పోలీసులు తెలిపారు. అయితే మియాపూర్ కేసులో పలువురు సినీ ప్రముఖులు ఉండటంతో అన్ని న్యాయపరమైన అంశాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. సినీ నటులతో బెట్టింగ్ యాప్‌ల అగ్రిమెంట్లపై ఇప్పటికే దాదాపు 15 బెట్టింగ్ యాప్ సంస్థలను గుర్తించారు. రెండు చోట్ల కేసుల నమోదైన వారి విషయంలో ఎలా ముందుకెళ్లాలన్న దానిపై కూడా పోలీసులు న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ఈ కేసులో బా?ధితుల వివరాలతో పాటు ఫణీంద్రశర్మ తన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిశీలించి దానికి సంబంధించిన ఆధారాలను సైతం సేకరిస్తున్నట్లు తెలిసింది. ఇక పంజాగుట్ట పీఎసలో కేసులు నమోదైన నిందితులకు ఇప్పటికే విచారణకు హాజరుకావాలంటూ నోటీసులిచ్చారు. ఇప్పటివరకు టేస్టీ తేజ, కానిస్టేబుల్ కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, రీతూ చౌదరి విచారణకు హాజరయ్యారు. మిగతావారు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే వారికి సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

**24న పోలీసుల విచారణకు హాజరు కండి..: హైకోర్టు**

బెట్టింగ్ యాప్‌ల వ్యవహారంలో పోలీసులు చేపట్టే దర్యాప్తునకు సహకరించాలని.. ఈనెల 24న దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని యాంకర్ శ్యామలకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బెట్టింగ్ యాప్‌ల కేసుతో తనకెలాంటి సంబంధం లేదని.. పంజాగుట్ట పోలీసులు తనపై నమోదు చేసిన కేసు కొట్టేయాలని పేర్కొంటూ ఆమె హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. తప్పుడు ఆరోపణలతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు పెట్టారన్నారు. నోటీసు ఇచ్చినప్పటికీ విచారణకు హాజరు కాలేదని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. పిటిషనర్‌కు బీఎన్ఎసఎస 35 (సీఆర్పీసీ 41ఏ) నోటీసు ఇవ్వాలని పోలీసులకు తెలిపింది. ఈ మేరకు పిటిషనర్ సోమవారం పోలీసుల ఎదుట హాజరై.. దర్యాప్తుకు సహకరించాలని పిటిషనర్‌కు ఆదేశాలు జారీచేసింది.

తరువాయి 2వ పేజీలో...

## సూక్ష్మ నీటిపారుదలకు
# నిధులు ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి...

మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబసమేతంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన చాంబర్‌లో కలిశారు. అయితే తమ మెడికల్ కాలేజీ సీట్ల పెంపు కోసమే తాము సీఎంను కలిశామని మల్లారెడ్డి అల్లుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మీడియాతో అన్నారు.

**చెన్నై అఖిలపక్ష సమావేశానికి సీఎం**

జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెన్నైలో తలపెట్టిన అఖిలపక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రమే ఆయన చెన్నైకి బయలుదేరి వెళ్లారు. ఆయనతో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కూడా వెళ్లారు. స్టాలిన్ ఆధ్యక్షతన జరిగే అఖిలపక్ష భేటీలో వీరిద్దరూ పాల్గొంటారు. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా మహేశ్ గౌడ్ పాల్గొననున్నారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అన్నది సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టేనంటూ ప్రకటించిన స్టాలిన్.. ఆ ప్రతిపాదనకు వ్యతిరేకంగా పోరాడేందుకు జేఏసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. చెన్నైలో జరిగే అఖిలపక్ష సమావేశంలో జేఏసీ ప్రతిపాదనను తెరపైకి తేనున్నారు. స్టాలిన్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సైతం ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. స్టాలిన్ ప్రతిపాదించే జేఏసీలో కాంగ్రెసతో పాటు బీఆర్ఎస్ కూడా భాగస్వామిగా చేరితే.. ఈ అంశంపై ఇరు పార్టీలూ కలిసి పోరాట కార్యాచరణలో భాగస్వాములు కావాల్సి ఉంటుంది. అదే జరిగితే రాష్ట్రంలో బద్ధశత్రువుల్లా వ్యవహరిస్తున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు.. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై మాత్రం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనం కోసం కలిసి పోరాటం చేయాల్సి వస్తుంది.

**చెన్నై భేటీకి కేటీఆర్ బృందం**

చెన్నై అఖిలపక్ష భేటీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొననున్నారు. ఇందుకోసం కేటీఆర్‌తో పాటు నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, వినోద్‌కుమార్ తదితరులు శుక్రవారం చెన్నై బయల్దేరి వెళ్లారు. ప్రస్తుత నియోజకవర్గాల పునర్విభజన విధానం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని బలహీనపరుస్తుందని, ఫలితంగా దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఈ రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని కేటీఆర్ అన్నారు. ఈ విధానాన్ని బీఆర్ఎస్ మొదటి నుంచీ వ్యతిరేకిస్తోందన్నారు. చెన్నైలో సమావేశం తర్వాత దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, దేశ ప్రగతికి బాటలు వేసిన ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తు కోసం కలిసి నిలబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అఖిలపక్ష భేటీ ముగిసిన తర్వాత కేటీఆర్ మాజీ గవర్నర్ నరసింహన్ ఇంటికి వెళ్లనున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి.

**కొత్తపరిశ్రమలు కావాలని కేంద్రాన్ని అడగరా?..** 'రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు కావాలని అడగరు.. ఉన్న పరిశ్రమలను తరలిస్తుంటే అడ్డుకోరు. తెలంగాణ ప్రయోజనాలు మీకు పట్టవా?' అని కాంగ్రెస్, బీజేపీ ఎంపీలను కేటీఆర్ ప్రశ్నించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమను పెట్టే ఆలోచన లేని కేంద్రం..ఆదిలాబాద్‌లోని సీసీఐ ఫ్యాక్టరీనివేలానికి పెడుతోందనిఎక్స్‌లో ఆరోపించారు. కూల్చేపనిలోరాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, తూకానికిఅమ్మే పనిలోకేంద్రంలోని బీజేపీప్రభుత్వంఉన్నాయన్నారు.

# అభివృద్ధికి స్పీడ్ బ్రేకర్‌లా రేవంత్ పాలన

మొదటి పేజీ తరువాయి...

గత బడ్జెట్‌లో 4.5 లక్షల ఇళ్లు కడతామని చెప్పి.. నాలుగు ఇళ్లు కూడా కట్టలేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలెండర్ అయింది. ఆరు పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒక్కటీ పూర్తికాలేదు. బడ్జెట్‌లో అంకెల గారడీ తప్ప ఏమీ లేదు" అని హరీశ్ ధ్వజమెత్తారు. మహిళలకు వడ్డీలేని రుణం ఇవ్వనందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రజలకు బతుకుదెరువు కల్పించాలి..**

బడ్జెట్ అంటే ప్రజలకు బతుకుదెరువు కల్పించాలని, వారి బాధలు తీర్చాలని హరీశ్‌రావు అన్నారు. కానీ, తాజా బడ్జెట్‌లో అంకెలు చూస్తే ఆర్భాటం.. పనులు చూస్తే డొల్లతనం అని ఆక్షేపించారు. "ఆదాయాన్ని పెంచుతాం.. హామీలన్నీ నెరవేరుస్తామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజల్ని నమ్మించారు. కానీ, 15 నెలల ఆచరణలో ఏం జరిగిందో ప్రజలందరికీ తెలుసు. ఇప్పుడు మళ్లీ రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ అని మరో గాలిమేడ కట్టారు. ఇది నిరాశాజనకమైన బడ్జెట్. కాంగ్రెస్ విఫల పాలనతో రాష్ట్ర ఆదాయం అంతకంతకూ క్షీణిస్తోంది. అందిన కాడికి అప్పులు చేసుడు, విచ్చలవిడిగా భూములు అమ్ముడు. ఇదే మీ మార్కు పాలన" అని హరీశ్ విమర్శలు గుప్పించారు. దేశంలో ఎక్కడా కనిపించని ఆర్థిక మాంద్యం తెలంగాణలోనే ఎందుకు ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అహంకారం, అనాలోచిత నిర్ణయాలు, ప్రతీకార రాజకీయాల వల్ల రాష్ట్ర ఆదాయం కుంటుపడిందని ఆరోపించారు. పదేళ్ల తమ పాలనలో అన్నిరంగాల్లో వృద్ధి నమోదయిందని, కానీ.. ఇప్పుడు రాష్ట్రంలో వాహనాల అమ్మకం తగ్గిందని, జీఎస్టీ వృద్ధిరేటు తగ్గిందని తెలిపారు. "దీనికి కారణం ఆర్థిక మాంద్యమా, లేక మీ బుద్ధి మాంద్యమో ఆత్మవిమర్శ చేసుకోండి" అని హితవు పలికారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీసిందని ప్రకటించడమే ఇందుకు నిదర్శనమన్నారు.

**భయానక వాతావరణం సృష్టించినందునే..**

ఆర్థిక క్షీణతను దివాళా అని ప్రచారం చేయడం, ఫార్మాసిటీ రద్దు, హైడ్రా పేరిట కూల్చివేతలు, భయానక వాతావరణం సృష్టించడం.. సంక్షేమ పథకాల ద్వారా సాగుతున్న ద్రవ్య ప్రవాహానికి అడ్డుకట్ట వేయడమేనని హరీశ్‌రావు అన్నారు. "స్టేట్ లెవల్ బ్యాంకర్ల కమిటీలో రుణమాఫీకి రూ.49,500 కోట్లు కావాలని చెప్పారు. ఒక్క సంవత్సరం అవినీతి చేయకుండా కడుపు కట్టుకుంటే రూ.41 వేల కోట్లు ఒక్క దెబ్బకు మాఫీ అవుతాయని చెప్పారు. గత బడ్జెట్ ప్రసంగలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవుతాయని చెప్పి రూ.20 వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. సిద్ధిపేటలో 43,363 మంది రైతులు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటే 20,514 మందికే రుణమాఫీ అయింది. రూ.2 లక్షల లోపు రుణమాఫీ కాని రైతులే 10 వేల దాకా ఉన్నారు. ఏ ఒక్క ఊరుకైనా వెళ్లి.. వందశాతం రుణమాఫీ జరిగిన ట్లు నిరూపిస్తే బహిరంగ క్షమాపణ చెప్పడానికి సిద్ధం" అని హరీశ్‌రావు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 289 గురుకులాలుఉంటే.. తాము వాటిని 1020కి పెంచామని, విద్యార్థుల సంఖ్యను 1.50 లక్షల నుంచి 6 లక్షలకు చేర్చామన్నారు. కానీ, 15 నెలల్లో 83 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. వెయ్యికిపైగా పాఠశాలలు మూతపడ్డాయని అన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని చెప్పి.. 5 వేల పోస్టులతో దగా డీఎస్సీ వేశారని ఆరోపించారు.

**ఒక్క రూపాయి ఫీజు కూడా చెల్లించలేదు..**

ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద 15 నెలల్లో ఒక్కరూపాయి కూడా చెల్లించలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఉద్యోగాల నియామక ప్రక్రియ అంతా తమ హయాంలో పూర్తయితే.. నియామక పత్రాలు మాత్రమే ఇచ్చి, 57 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. గ్రామాల్లో రోడ్ల కోసం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ తెస్తున్నామన్నారని, గ్రామాల్లో కూడా టోల్ గేట్లు పెడతారా? అని ప్రశ్నించారు. పదేళ్లలో తాముచేసిన అప్పు రూ.4,22,674 కోట్లు మాత్రమేనన్నారు. శాసనసభ బయట ప్రశ్నిస్తే జైల్లో వేస్తున్నారని, లోపల ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తున్నారని ఆక్షేపించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతున్న భాషకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ.. అడ్డగోలుగా మాట్లాడొద్దని, అలా అయితే తమ సభ్యులు కూడా ఊరుకోరని హెచ్చరించారు. కాగా, ప్రజా సమస్యలపై శాసనసభలో తాను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోయిందని హరీశ్‌రావు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అందాల పోటీలు ముఖ్యం కాదని, కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు రూ.2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**కేంద్రం నిధులిప్పిస్తామంటే మూసీపై చర్చకు రెడీ: మంత్రి పొన్నం**

మూసీ నది పునరుజ్జీవనానికి కేంద్రం నుంచి నిధులు ఇప్పిస్తామంటే కచ్చితంగా దానిపై చర్చ పెడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బడ్జెట్‌పై అసెంబ్లీలో శుక్రవారం చర్చలో బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మూసీ పునర్జీవనంపై చర్చ పెట్టాలన్నారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ గుజరాత్‌లో సబర్మతి తరహాలోనే తెలంగాణలో మూసీ నదిని రూపొందించాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఇప్పటికే దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో అధ్యయనం జరిపి వచ్చామని తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా చాలా మందిని తరలించామని, వారందరికీ పునరావాసం కల్పించడంతోపాటు ఆర్థిక సాయం కూడా అందజేశామన్నారు.

**హరీషన్నా.. ఏంటి సంగతులు..**

'ఏం హరీషన్నా.. ఏంటి సంగతులు' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావును మంత్రి పొన్నం ప్రభాకర్ పలకరించారు. శుక్రవారం మంత్రి పొన్నం.. ప్రతిపక్ష బీఆర్ఎస్ బెంచ్‌ల వైపు వెళ్లారు. అక్కడికి వెళ్లి హరీషరావుతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ సంభాషణలో పరస్పరం జోకులు వేసుకోవడంతో ఇద్దరి మధ్య నవ్వులు విరబూశాయి.

**అక్కా.. నమస్తే**

'అక్కా నమస్తే' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునితాలక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డిలకు మంత్రి పొన్నం ప్రభాకర్ నమస్కరించారు. సునితా లక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డి కుర్చీల దగ్గరకే మంత్రి పొన్నం వెళ్లారు. దీంతో సునిత, సబితలతోపాటు మంత్రి పొన్నం నిలబడే కొద్దిసేపు ముచ్చట్లు పెట్టారు. ఆ తరువాత వెళ్లొస్తానని వారితో చెబుతూ మంత్రి పొన్నం తన కుర్చీ దగ్గరకు వెళ్లారు.



# 'బెట్టింగ్ యాప్' నిందితులకు 24 గంటల్లో నోటీసులు!

**108 అక్రమ బెట్టింగ్ యాప్‌ల బ్లాక్..**

రాష్ట్రంలో బెట్టింగ్‌పై నిషేధమున్న నేపథ్యంలో తమకు అందిన ఫిర్యాదుల మేరకు 108 అక్రమ బెట్టింగ్ యాప్‌లను బ్లాక్ చేశామని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ షిఖా గోయల్ శుక్రవారం తెలిపారు. అలాగే ఇక్కడి వారికి లాగిన్ యాక్సిస్ ఇస్తున్న 133 భారత బెట్టింగ్ కంపెనీలకు నోటీసులు జారీ చేశామని వెల్లడించారు. బెట్టింగ్ వెబ్‌సైట్లను అడ్డుకోవడానికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కృషి చేస్తోందని, అయితే ఇందులో చాలావరకు విదేశాల పరిధిలో ఉంటున్నాయని వివరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ను ప్రోత్సహించినా, పాల్గొన్నా కూడా తెలంగాణ గేమింగ్ చట్టం 2017 ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి..**

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మరో యువకుడు బలయ్యాడు. మూడు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అతడు.. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన కొరవేన సాయితేజ (26) గోదావరిఖనిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో పని చేస్తున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడిన సాయితేజ రూ.లక్షలు పోగొట్టుకున్నాడు. ఈ నేపథ్యంలోనే మానసికంగా కుంగిపోయిన అతడు..ఈనెల 18న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని స్నేహితుడికి చెప్పడంతో వెంటనే గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించాడు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సాయితేజ ఆరేళ్ల కింద ప్రేమ వివాహం చేసుకోగా కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో.. నోట్ల కట్టలు!

మొదటి పేజీ తరువాయి...

కాగా.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలన్న ప్రతిపాదనపై అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ తీవ్రంగా స్పందించింది. న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో ఏదో కొరవడుతోందని, అది అవినీతికి దారితీసి.. అంతిమంగా ప్రజలకు న్యాయవ్యవస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని దెబ్బతీస్తోందని ఆందోళన వెలిబుచ్చింది. "అలహాబాద్ హైకోర్టు ఏమీ చెత్త బుట్టా?" అని ఆగ్రహం వ్యక్తం చేసింది.

**తప్పుడు సమాచారం..**

అలహాబాద్ హైకోర్ట్ బార్ అసోసియేషన్‌తోపాటు.. దేశవ్యాప్తంగా న్యాయవర్గాలు, ప్రజల నుంచి దీనిపై విమర్శలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఒక ప్రకటన విడుదల చేసింది. "జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటివద్ద జరిగిన ఘటనకు సంబంధించి తప్పుడు సమాచారం, వదంతులు వ్యాపిస్తున్నాయి'' అని అందులో పేర్కొంది. ఈ వ్యవహారంపై మార్చి 20న సుప్రీం కోలీజియం సమావేశం కావడానికి ముందే.. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంతర్గత విచారణ ప్రారంభించి, వివరాలు సేకరిస్తున్నారని వెల్లడించింది. ఆయన్నుంచి నివేదిక అందగానే దాన్ని పరిశీలించి తదుపరి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. "ఢిల్లీ హైకోర్టులో రెండో సీనియర్ మోస్ట్ జడ్జి, కొలీజియం సభ్యుడు అయిన జస్టిన్ యశ్వంత్‌వర్మను.. ఆయన పేరెంట్ కోర్టు అయిన 'హైకోర్ట్ ఆఫ్ జ్యుడికేచర్ ఎట్ అలహాబాద్'కు బదిలీ చేయాలన్న ప్రతిపాదన, ఢిల్లీ హైకోర్టులో ఆయనపై జరుగుతున్న అంతర్గత విచారణ.. ఈ రెండూ వేర్వేరు అంశాలు. ఆయన్ను బదిలీ చేయాలన్న ప్రతిపాదనను సుప్రీం సీజే, నలుగురు సీనియర్ మోస్ట్ సుప్రీం జడ్జీలతో కూడిన కొలీజియం మార్చి 20న పరిశీలించింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులోని కన్సల్ట్ జడ్జీలకు, సంబంధిత హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖలు రాసింది. వారి నుంచి వచ్చిన ప్రతిస్పందనలను పరిశీలించి, కొలీజియం దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటుంది'' అని ఆ ప్రకటనలో సుప్రీంకోర్టు పేర్కొంది.

**తీవ్రమైన విషయం..**

జస్టిస్ వర్మ ఇంట్లో డబ్బు కట్టల వ్యవహారంపై పలువురు ప్రముఖ న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చాలా తీవ్రమైన విషయమని.. ఆయన్ను వెంటనే రాజీనామా చేయాల్సిందిగా కోరాలని సీనియర్ అడ్వొకేట్ వికాస్ సింగ్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి వ్యవహారాల్లో బదిలీ పరిష్కారం కాదని ఆయన తేల్చిచెప్పారు. ఇక.. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు అంతర్గత విచారణ జరిపి, నిజాలను రాబట్టాలని మరో సీనియర్ అడ్వొకేట్ రాకేశ్ ద్వివేది అభిప్రాయపడ్డారు. దీనికి సంబంధించిన వాస్తవాలను పూర్తిగా, స్వేచ్ఛగా, సూటిగా బయటపెట్టాల్సిన బాధ్యత సుప్రీంకోర్టు కోలీజియంపై ఉందని సీనియర్ అడ్వొకేట్ ఇందిరా జైసింగ్ అన్నారు. ఎప్పుడో మార్చి 14న ఘటన జరిగితే.. మార్చి 21 దాకా ఆ విషయం బయటపడకపోవడం ఆశ్చర్యంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

**రాజ్యసభలో..**

జస్టిస్ వర్మ ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో.. శుక్రవారం రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేశ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. న్యాయవ్యవస్థలో జవాబుదారీతనం గురించి రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ స్పందన కోరారు. అలాగే.. అలహాబాద్ హైకోర్టు జడ్జికే సంబంధించి పెండింగ్‌లో ఉన్న అభిశంసన నోటీసు గురించి కూడా గుర్తుచేశారు. దీనిపై స్పందించిన జగ్‌దీప్ ధన్‌ఖడ్.. ఈ ఘటన జరిగిన వెంటనే బయటకు రాకపోవడం తనను ఎక్కువగా బాధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ఒక రాజకీయ నాయకుడి విషయంలోనో, అధికారి లేదా పారిశ్రామికవేత్త విషయంలోనో జరిగి ఉంటే వారిని వెంటనే లక్ష్యంగా చేసుకుంటారని ఆవేదన వెలిబుచ్చారు. మరోవైపు.. జడ్జి బదిలీతో ఈ వ్యవహారాన్ని ముగించలేరని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా వ్యాఖ్యానించారు. "జస్టిస్ వర్మ.. ఉన్నావ్ రేప్ కేసు సహా పలు తీవ్రమైన కేసులను వింటున్నారు. న్యాయవ్యవస్థపై దేశప్రజలకు ఉన్న నమ్మకాన్ని పోకుండా చూడాలంటే.. ఆయన ఇంట్లో దొరికిన డబ్బు ఎవరిదో, ఆయనకు ఎందుకు ఇచ్చారో కనిపెట్టాలి" అని ఆయన డిమాండ్ చేశారు. మాజీ సీజేఐ ఒకరు న్యాయదేవత కళ్లకున్న గంతలను తీసేస్తూ.. 'న్యాయం గుడ్డిది కాదు. అది అందరినీ సమానంగా చూస్తుంది' అని వ్యాఖ్యానించారని.. ఈ కేసులో ఆ విషయం రుజువు కావాలని పవన్ ఖేరా వ్యాఖ్యానించారు. దేశంలో ఈడీ, సీబీఐ కన్నా అగ్నిమాపక సిబ్బందే సమర్థంగా పనిచేస్తున్నారన్నారు.

**డబ్బు కట్టలేం దొరకలేదు**

**ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ చీఫ్ అతుల్ గార్గ్**

జస్టిస్ వర్మ ఇంట్లో కట్టల కొద్దీ డబ్బు దొరికిన వ్యవహారంపై దేశవ్యాప్తంగా దుమారం రేగుతుండగా.. ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ చీఫ్ అతుల్ గార్గ్ మాత్రం ఆయన ఇంట్లో తమ సిబ్బందికి అసలు డబ్బే దొరకలేదని చెప్పారు. శుక్రవారం ఈ అంశంపై ఆయన వివరణ ఇచ్చారు. "మార్చి 14న రాత్రి 11.35 గంటలకు.. జస్టిస్ వర్మ నివాసంలో మంటలు చెలరేగాయని పేర్కొంటూ మా కంట్రోల్ రూమ్‌కు కాల్ వచ్చింది. 11.43 గంటలకల్లా రెండు అగ్నిమాపక శకటాలను ఆయన ఇంటికి పంపించాం.

కాగితాలు, ఇతర వస్తువులు ఉన్న స్టోర్ రూమ్‌లో చెలరేగిన మంటలను మా సిబ్బంది 15 నిమిషాల్లో ఆర్పేశారు. వెంటనే దీనిపై పోలీసులకు సమాచారం అందించి.. మా సిబ్బంది అక్కణ్నుంచీ వచ్చేశారు. మా ఫైర్‌ఫైటర్లు అక్కడ ఎలాంటి నగదునూ కనుగొనలేదు" అని ఆయన స్పష్టం చేశారు.

# నేటి నుంచే ఐపీఎల్

మొదటి పేజీ తరువాయి...

**ధోనీకిదే ఆఖరా?**

గత రెండేళ్లుగా ఐపీఎల్ ఆరంభమైనప్పుడల్లా సీఎస్‌కే మూలస్తంభం ఎంఎస్ ధోనీకిదే చివరిదా? అనే సందేహం పరిపాటిగా మారింది. 43 ఏళ్ల ఈ వెటరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమై ఐదేళ్లు కావస్తున్నా.. ఇప్పటికీ తన చరిష్మా ఏమాత్రం తగ్గలేదు. ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతుండడంతో దేశంలోని ఏ స్టేడియానికి వెళ్లినా అతడి కోసం ప్రేక్షకులు భారీగా తరలివస్తున్నారు. జట్టులో ధోనీ ఉండడం అటు సీఎస్‌కేకు కూడా కొండంత బలంగా మారింది. క్రికెట్‌పై అతడికున్న అవగాహన, తిరుగులేని వ్యూహాలు, ఫీల్డింగ్ మార్పులు, మెరుపు ఆటతో మ్యాచ్‌ను ముగించే తీరు ధోనీని విలువైన ఆటగాడిగా మార్చాయి. ఇప్పటికీ అద్భుత ఫిట్‌నెసతో కనిపిస్తున్న ఈ చెన్నై 'తలా' తాజా సీజన్‌తో ఐపీఎల్‌ను ముగించవచ్చని బలంగా విశ్వసిస్తున్నారు.

**టీ20 బరిలోకి రో-కో**

గతేడాది టీ20 ప్రపంచకప్ విజయంతో స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఆ తర్వాత మళ్లీ ధనాధన్ పోరు కోసం ఈ జోడీ బరిలోకి దిగనుండడం ఇదే మొదటిసారి. అందుకే అందరి దృష్టి వీరిపైనే ఉంది. 2024 సీజన్‌లో కోహ్లీ 741 రన్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే రోహిత్ మాత్రం అంచనాలను అందుకోలేకపోయాడు. ఈసారి తన ట్రేడ్‌మార్క్ షాట్లతో విరుచుకుపడి ముంబైకి అండగా నిలవాలనుకుంటున్నాడు. బహుశా హిట్‌మ్యాన్‌కు కూడా ఇదే చివరి ఐపీఎల్ కావచ్చనే భావనలో ఉన్నారు.

**లఖ్‌నవూ తరఫున శార్దూల్!**

వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలిన పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ లఖ్‌నవూ తరఫున బరిలోకి దిగనున్నాడు. గాయపడిన పేసర్ మొహిసిన్ ఖాన్ స్థానంలో అతడిని తీసుకున్నారు. అయితే ఇప్పటికే జట్టు సన్నాహకాల్లో పాల్గొంటున్నప్పటికీ లఖ్‌నవూ జట్టు శార్దూల్ పేరును ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. గత వేలంలో చెన్నై జట్టు అతడిని రిటైన్ చేసుకోలేదు. అయితే దేశవాళీల్లో శార్దూల్ తన ఆల్‌రౌండ్ ప్రతిభతో అదరగొట్టిన విషయం తెలిసిందే.

**వరుణుడితో ఇబ్బందే..**

అభిమానుల సందడి ఎలా ఉన్నా వారి ఉత్సాహంపై వరుణుడు నీళ్లుజల్లే అవకాశం ఉంది. వాతావరణ శాఖ కోల్‌కతా రీజియన్‌లో ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేయడమే ఇందుకు కారణం. దీంతో శనివారం కోల్‌కతా నైట్‌రైడర్స్-బెంగళూరు రాయల్ చాలెంజర్స్ ఆరంభ మ్యాచ్‌ను ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం ఇబ్బందిపెట్టే అవకాశం ఉంది. శుక్రవారం కూడా ఇరు జట్లు ప్రాక్టీస్ సెషన్‌ను పూర్తి చేయలేకపోయాయి. అలాగే టాస్‌కు ముందు జరిగే ఆరంభ వేడుకలపైనా వర్షం ప్రభావం చూపనుంది. ఇక లీగ్ దశలో మ్యాచ్‌లకు అదనంగా గంటపాటు సమయం కేటాయిస్తారు. దీంతో ఐదు ఓవర్ల మ్యాచ్ అర్ధరాత్రి 12 గంటల్లోపు ముగియాలి. ఒకవేళ వర్షంతో మ్యాచ్ రద్దయితే చెరో పాయింట్‌ను ఇస్తారు.

**కెప్టెన్ల మార్పుతో రాత మారేనా?**

ఎన్నడూ లేని విధంగా ఈసారి ఐపీఎల్‌లో తొమ్మిది జట్లకు స్వదేశీ ఆటగాళ్లే సారథులుగా ఉండబోతున్నారు. ఒక్క సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మాత్రమే విదేశీ కెప్టెన్‌గా ప్యాట్ కమిన్స్ కొనసాగుతున్నాడు. మరోవైపు ఐదు జట్లను కొత్త కెప్టెన్లు నడిపించబోతున్నారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఉన్నప్పటికీ ఆర్‌సీబీ రజత్ పటీదార్‌ను తమ నాయకుడిగా ఎంచుకుంది. తను ఇప్పటి వరకు భారత్ తరఫున ఈ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయకపోవడం గమనార్హం. అలాగే రాహుల్ అనాసక్తితో ఢిల్లీ క్యాపిటల్స్ సారథ్య బాధ్యతలను స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తీసుకున్నాడు. చివరి సీజన్‌లో కేకేఆర్‌ను విజేతగా నిలిపిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్.. ఈసారి తన జట్టు పంజాబ్ కింగ్స్ పవరేంటో చూపాలనుకుంటున్నాడు.

మరోవైపు డిఫెండింగ్ చాంప్ కోల్‌కతా పగ్గాలు అనూహ్యంగా అజింక్యా రహానెకు దక్కాయి. ఢిల్లీకి దూరమైన రిషభ్ పంత్.. సారథిగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రాత మార్చాలని పట్టుదలగా ఉన్నాడు. ఇక, తమ ఆరంభ మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్‌కు రియాన్ పరాగ్, ముంబై ఇండియన్స్‌కు సూర్యకుమార్ నేతృత్వం వహిస్తుండడం విశేషం.






గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, మార్చి 22, 2025




## పొలం బాట కార్యక్రమం




రాయికల్ మార్చి 21 (ప్రజా కలం ప్రతినిధి) సింగారావుపేట మరియు భూపతిపూర్ గ్రామాల్లో పొలం బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ శ్రీ సింధూర్ శర్మ, ఎ ఈ రాయికల్ శ్రీ నవీన్ తుమ్మల ఎ ఈ వడ్డేలింగాపూర్ శ్రీ రాజేశం సబ్ ఇంజినీర్లు శాంతోష్, రాజు, శ్రీనివాస్ మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ డి ఈ మరియు ఏ ఈ ఎస్ రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్ల అమరిక అవసరంవిద్యుత్ సామగ్రిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్లను రైతు మిత్ర వాహనం ద్వారా మాత్రమే విద్యుత్ శాఖ మార్పిడి చేస్తుంది, దీని కోసం ఎవరికీ డబ్బు ఇవ్వనవసరం లేదని రైతులకు అవగాహన కల్పించారు వేసవి కాలంలో నిరంతరమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలుఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్లు శాంతోష్, రాజు, శ్రీనివాస్ మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల ప్రతినిధి మార్చి21 (ప్రజాకలం)శుక్రవారం రోజున జగిత్యాల పట్టణం లోని ఓల్డ్ హై స్కూల్ మరియు పురానణి పేట గవర్నమెంట్ హై స్కూల్ కోరుట్ల పట్టణంలోని ఎస్ ఎఫ్ ఎస్ ప్రైవేట్ హై స్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రలను లను పరిశీలించారు. జిల్లాలో మొత్తం 11,855 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు అని వీరి కోసం 67 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జిల్లా విద్యా శాఖ అధికారి రాము, ఎమ్మార్వో రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం, పచ్చధనంపై కళా ప్రదర్శన



రుద్రంగి, మార్చి 21, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. చెట్లు మానవజాతి మనుగడకు మూలమని ప్రాణవాయువును అందించే చెట్లను పెంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, బట్ట సంచులను వాడాలని, మన ఇంటి చుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళా ప్రదర్శన ద్వారా తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని, అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూదూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష మరియు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంజయ్య కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 21 (ప్రజాకలం) :మెట్ పల్లి మండలం వెంపేట్ గ్రామానికి చెందిన రాచర్ల అంజయ్య యాదవ్ కి చెందిన 26 గొర్లు కుక్కల దాడిలో



మరణించడం, 8 గొర్రెలు తీవ్ర గాయలై చావుబ్రతుకుల్లో ఉండడం దురదృష్టకరమని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్ అన్నారు. అంజయ్య కుటుంబాన్ని పరామర్శించి సుమారు రెండు నుండి మూడు లక్షల నష్టం జరిగిందని మరణించిన గొర్రెలకు సంబంధిత మండల, జిల్లా అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు.యాదవులకు ఏ ఆపద వచ్చిన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ్ మహాసభ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మెట్.పల్లి వ్యవసాయమార్కెట్ కమిటి డైరెక్టర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్,జిల్లా యూత్ కార్యదర్శి మహేష్ యాదవ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బస్ మధు యాదవ్, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, వేణు యాదవ్ లు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని నిలుపుకోవడంలో భగవద్గీత ఆవశ్యకం

### - 5వేలమందితో భగవద్గీత పఠనం చారిత్రాత్మక ఘట్టం

### - పరివారసమేతంగా పారాయణంలో పాల్గొనాలి - సనాతన ధర్మప్రచార సమితి అధ్యక్షులు శ్రీనివాస్

పెద్దపల్లి,మార్చి21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథని శ్రీనివాస్ అన్నారు.ఈనెల 23న మంథని కేంద్రంలో 5వేల మందితో భగవద్గీతా పారాయణం నిర్వహణలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భగవద్గీతను నిత్యం చదవడం వల్ల వ్యక్తి జీవనవిధానంలో మంచి మార్పు జరుగుతుందన్నారు. భగవద్గీత గొప్ప తనాన్ని గ్రహించిన అనేకమంది విదేశీయులు శ్రీక్రిష్ణతత్వాన్ని గ్రహిస్తున్నట్లు వివరించారు.9నెలల అంతరిక్ష్య యాత్ర అనంతరం భూమికి చేరుకున్న సునితా విలియం తనవెంట వినాయకుడి ప్రతిమతో పాటు భగవద్గీతను తీసుకెళ్ళినట్లు పేర్కొనడం మామూలు విషయం కాదన్నారు. ప్రతీ హిందువు తన జీవితంలో భగవద్గీతను చదవడంతో పాటు,తమతమ పిల్లలకు భగవద్గీత



శ్లోకాలను నేర్పించాలన్నారు. అదేవిధంగా మంథనిలో తలపెట్టిన మహా భగవద్గీత పారాయణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ పారాయణ కార్యక్రమంలో సాధు సంతులు,ప్రవచనకారులు, హిందూధర్మ ప్రచార స్వామీజీలు పాల్గొననున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.అనంతరం భగవద్గీత కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో సనాతన ధర్మప్రచార సమితి ప్రతినిధులు పుప్పాల విక్రమసింహారావు,క్రిష్ణమూర్తి, బండారి సురేష్ కుమార్,కొండమనేని అశోక్,ఆవుల రాజేష్,మంథని క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ఆస్తి పన్ను చెల్లింపు

### - పెద్దపల్లి మున్సిపాలిటీకి రూ.10.23 లక్షల చెక్కు అందజేత

### - పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,మార్చి21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ఆస్తి పన్ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు రూ.10 లక్షల 23 వేల 352 రూపాయల విలువగల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనా అధికారి శ్రీనివాస్ మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ కు అందజేశారు.ఈ చెక్కును స్వీకరించిన అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ




హర్ష మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పెద్దపల్లి పట్టణ ప్రజలు మార్చి 31లోపు ఇంటి పన్నులు,పాత బకాయిలు,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం వల్ల పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనా అధికారి శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్,బిల్ కలెక్టర్ అజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా యువ ఉత్సవ్ సంబరాలు




పెద్దపల్లి,మార్చి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా మంథనిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం ఎర్రన్న,సింగరేణి రెస్క్యూ జీఎం కే. శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వివిధ పోటీలలో పాల్గొంటున్న యువతీ యువకులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, ఇక్కడి యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు.విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు,సంగీతం,యోగా వంటి అంశాలలో కూడా యువత పాల్గొనాలని సూచించారు.క్రమశిక్షణతో లక్ష్యాన్ని ఏర్పరచుకుని కష్టపడితే అనుకున్నది సాధించవచ్చని తెలిపారు. ఈ ఉత్సవ్ ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ ముఖ్య అతిథిగా పాల్గొని,వివిధ పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు,మెమెంటోలు,నగదు బహుమతులు అందజేశారు.యువత ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్ రాంబాబు జిల్లా యువ ఉత్సవాల గురించి,నెహ్రూ యువ కేంద్రం కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో 21 మంది న్యాయమూర్తులు,ఎన్ఎస్ఎస్ అధికారులు,ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు,ఎన్వైకే వాలంటీర్లు,300 మంది విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## విద్యుత్ పునరుద్ధరణకు 'హైపర్' ప్రత్యేక ప్రణాళిక

### - సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవరావు

పెద్దపల్లి,మార్చి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

భారీ వర్షాలు,ఈదురు గాలులు సంభవించినప్పుడు విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడానికి హైపర్ అనే కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవరావు తెలిపారు.ఈ ప్రణాళికలో భాగంగా హెడ్ క్వార్టర్ లో సిబ్బంది అప్రమత్తంగా ఉండటం,అవసరమైన సామాగ్రిని సిద్ధం చేసుకోవడం,సమాచారాన్ని సేకరించి చేరవేయడం,పటిష్టమైన వ్యూహాన్ని అమలు చేయడం,విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరుగుతుందన్నారు.ఈ హైపర్ కార్యాచరణ ప్రణాళిక భారీ వర్షాలు,ఈదురు గాలులు సంభవించినప్పుడు చాలా బాగా ఉపయోగపడుతుందని,విద్యుత్ పునరుద్ధరణ వేగవంతం అవుతుందని ఆయన వివరించారు. వినియోగదారులకు అతి



తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా అందించడానికి ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కార్యాచరణను మెరుగుపరుచుకుంటూ గణనీయమైన అభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ హైపర్ కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రతి ఉద్యోగి బాధ్యతతో హెడ్ క్వార్టర్ లో ఉండి,అవసరమైన మెటీరియల్, సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.సమాచారాన్ని సేకరించి,దాన్ని సరిగ్గా చేరవేయడం,మెటీరియల్,సిబ్బందిని సమీకరించి ప్రణాళికను రూపొందించడం,ఆ తర్వాత దాన్ని అమలు చేయడం,విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వంటి అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

## తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి :చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు




రుద్రంగి, మార్చి 21, (ప్రజాకలం ప్రతినిధి)

తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. వేసవిలో చెరువులు, కాలువలు, బావులు, వాగులు వద్ద ఈత నేర్చుకునేందుకు వెళ్లేవారు అనుభవం ఉన్న ఈత వచ్చిన వారి సమక్షంలోనే ఈత నేర్చుకోవాలని, అలాగే ప్రస్తుతం వేసవికాలం సెలవులు మరియు ఒంటిపూట బడులు ఉన్నందున తమ పిల్లలు ఆడుకుంటూ ఈతలకు వెళ్లే అవకాశం ఉందని, ఈత రాక పిల్లలు నీటిలో మునిగి ప్రమాదాల గురై చనిపోయే అవకాశాలు ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించగలరని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు.

## నిన్న మాట ఇచ్చాడు నేడు నిధులు మంజూరు చేయించాడు

### - 12 గంటల్లో 58 లక్షలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి మర్చి 21(ప్రజా కలం ప్రతినిధి )గురువారం రోజున జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం పొందడంతో కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.. మండల నాయకులు నిధులు కావాలని అడగగానే తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వల్లంపల్లి గ్రామానికి 18 లక్షలు , మన్నెగూడెం గ్రామానికి 20లక్షల మేడిపల్లికి 15 లక్షలు పోరుమల్లా గ్రామానికి 5 లక్షలు కాలనీలలో నూతన సీసీ రోడ్లు నిర్మాణానికి 58 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగింది.కాగ అడిగా వెంటనే సీసీ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపిన మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఏఎంసీ డైరెక్టర్ బలగం రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి మాజీ జేపీటీసీ కుందరపు జలంధర్ మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ మాజీ సర్పంచ్ తేలు నరేశ్ నర్సింగరావు వెల్మ నవీన్ రెడ్డి సాయిని గంగారెడ్డి జిల్లా రమేష్ యూత్ అధ్యక్షుడు ఉమ్మడి రవి యూత్ నాయకులు మార్గం నవీన్ రాజు రాజేందర్ మధుకర్.

## స్నేహితుడి కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సహాయం



రుద్రంగి, మార్చి 21, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రానికి చెందిన పడాల శ్యామ్ అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం ఆటో బోల్తా పడిన ఘటనలో తీవ్ర గాయాలపాలై మంచానికే పరిమితమైన విషయం తెలుసుకున్న అతనితో కలిసి చదువుకున్న 2003 - 2004 పదవ తరగతి బ్యాచ్ ఆయనకు అండగా నిలిచారు. స్నేహితులు అందరూ కలిసి శ్యామ్ కు రూ. 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. శ్యామ్ ది నిరుపేద కుటుంబమని ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని అతడి స్నేహితులు కోరారు. ఈ కార్యక్రమంలో సామ మోహన్ రెడ్డి, గణేష్, ప్రదీప్, వెంకటేష్, సంతోష్, జెటలందర్, కిశోర్, నరేందర్, రాజేష్ పాల్గొన్నారు.

## శ్రీ సూర్యోదయం హై స్కూల్ లో ముందస్తు రంజాన్ వేడుకలు




మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 21 (ప్రజాకలం) :శ్రీ సూర్యదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు, టీచర్లకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ దొంతుల రాజకుమార్, డైరెక్టర్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ప్రిన్సిపల్ విజయ కుమారి, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

రుద్రంగి, మార్చి 21, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు శుక్రవారం మధ్యహ్నం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భముగా పాఠశాలకు సంబందించిన పలు రికార్డులను పరిశీలించారు. తదనంతరం ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కొరకు పలు సూచనలు చేసి, వాటిని అనుసరించాలని విద్యాధికారి ఆదేశించారు. ఆయన వెంట రుద్రంగి మండల విద్యాధికారి రామకృష్ణ, ప్రదానోపధ్యాయులు సమ్మిరెడ్డి ఉన్నారు.

## అక్రమ వ్యాపారాలపై రౌండ్ టేబుల్ సమావేశం

పెద్దపల్లి,మార్చి21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పెద్దపల్లిలో అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకునేలా కార్యాచరణ కోసం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.బొంకూరి.సురేందర్ సన్నీ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాల కార్మికులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కుల,ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు.పెద్దపల్లిలో వ్యాపారాలు నిర్వహించే ఇతర రాష్ట్రాల వారు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,ప్రతి వస్తువు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకం చేయాలని తీర్మానించారు.ప్రతి కొనుగోలుపై తప్పకుండా జీఎస్టీ బిల్లును ఇవ్వాలన్నారు.ఎప్రిల్ 13న మరోసారి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు,కావేటి రాజ గోపాల్,మంద భాస్కర్ యాదవ్,గద్దల వినయ్ కుమార్,బొడ్డుపల్లి రామ్మూర్తి, కల్లెపల్లి రవి,కొండ సుధాకర్,సయ్యద్, జమీల్,నరసింహ,బొడ్డుపల్లి రమేష్, సందీపం సుదర్శన్,తబ్రెజ్, తాళ్ళపెల్లి అంజయ్య,అరేపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్,మాచర్ల రమేష్, బొంకూరి హెవన్ కుమార్,కళ్ళేపల్లి విజయ్,కల్లెపల్లి సతీశ్,అలువాల రాజేందర్,వడ్లూరి నాగరాజు,పెండ్యాల సురేందర్,తూముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ మాఫియాలకు చెక్....

ఒకర్ని చూసి మరొకరు. ఈజీ మనీ. ప్రమోషన్ చేసేద్దాం, పైసలు పట్టేద్దాం. ఇదీ గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో ఇన్ ఫ్లూయెన్సర్లు వ్యవహరిస్తున్న తీరు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ పుట్ట పగలడంతో చాలా మంది ఫోన్లు స్విచాఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇంకొందరైతే.. తమకు తెలియకుండా చేశాం.. క్షమించాలంటూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ఇంకొందరు బెట్టింగ్ యాప్ ప్రమోషన్లు చేసినా చేయలేదని ఇంకా బుకాయించే పరిస్థితిలో ఉన్నారు.తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఫేక్ ప్రమోషన్ చేసిన వారున్నారు. సక్సెస్ స్టోరీలంటూ కబుర్లు చెప్పిన వాళ్లున్నారు. లింకులు ఇచ్చి జాయిన్ అవ్వాలంటారు. ఫేక్ ప్రామిస్ లు కూడా చేస్తుంటారు. డబ్బులు గ్యారెంటీ నాది పూచీ అంటారు. సో ఇవన్నీ బెట్టింగ్ రొంపిలోకి దింపడమే. కేవలం మాటతో చెప్పకుండా అన్నీ ఫేక్ ప్రచారాలతో జనం నిండా మునిగేలా చేసిన వారెందరో. ఇప్పుడు వారందరి భరతం పట్టేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. మోసపోయిన వారు, సామాజిక కార్యకర్తలు చాలా మంది కంప్లైంట్లు కూడా చేస్తున్నారు.బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ ఇన్ ఫ్లూయెన్సర్లది ఒక తప్పైతే.. ఈ గేమింగ్ ను నడిపిస్తున్న వారిది మరో ఇష్యూ. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణలో బ్యాన్ ఉన్నప్పటికీ ఆయా వెబ్‌సైట్ల వినియోగానికి ఇక్కడి ప్రజలను ఎలా అనుమతిస్తున్నారంటూ సంబంధిత వెబ్‌సైట్ల నిర్వాహకులు, ఇంటర్నెట్ ప్రొవైడర్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇటీవలే నిలదీసింది. పలు బెట్టింగ్, గేమింగ్ కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో నమోదైన ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, లోకల్ బ్యాంకు ఖాతా ఉన్న వ్యక్తులకు నిషేధిత గేమింగ్ సైట్లలో లాగిన్ అయ్యేందుకు అవకాశం ఎందుకిస్తున్నారని ప్రశ్నలు సంధించారుఇదీ గత కొన్ని రోజులుగా అందరినీ పోలీసులు అలర్ట్ చేస్తూ ఇస్తున్న మెసేజ్. ఎందుకంటే తెలుగు రాష్ట్రాల్లో సిచ్యువేషన్ చేయిజారిపోయింది. బెట్టింగ్ యాప్ లతో పరిచయం లేకపోయినా తాము ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో ఫాలో అయ్యే వారు చెప్పుడు మాటలు విని జేబులు, ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. కొందరైతే అప్పుల పాలై వాటిని కట్టలేక ప్రాణాలు తీసుకున్నారు. ఇంకొందరైతే అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారు.సక్సెస్‌కు, సంపాదనకు షార్ట్ కట్స్ అంటూ ఏవీ లేవు. షార్ట్ కట్స్ లో వెళ్తే చివరకు మిగిలేది కష్టాలు, నష్టాలే. డ్రగ్స్, బెట్టింగ్స్ ఒకదానికొకటి ఇంటర్ లింక్. ఎలా ఉందో చూద్దాం అని ఒక్కసారి ముట్టుకుంటే వదిలి పెట్టవు. వ్యసనంగా మారుతాయి. చివరికి బానిసలుగా చేసుకుంటున్నాయి. ఫైనల్ గా నిండా ముంచేస్తాయి. జీవితాన్ని ఆగం చేస్తాయి. చక్కగా సంపాదించుకునే వారు కూడా చిన్న గేమ్ చిటికెలో ఆడేద్దాం, లక్షలు కోట్లు కొల్లగొడుదాం అనుకుంటున్నారు. చివరికి అన్నీ కోల్పోతున్నారు. ఆ భ్రమల నుంచి బయటపడేసరికి ఏమీ లేకుండా చేసుకుంటున్నారు. ఇదీ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ మాయలో పడిన వారి దుస్థితి.సో ఇప్పుడు అసలు మ్యాటర్ ఏంటంటే నిషేధిత బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారి భరతం పడుతున్నారు పోలీసులు. సబ్ స్క్రైబర్లు ఎక్కువగా ఉంటే చాలు.. ఒకరిని చూసి మరొకరు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ఎవరు ఎటు మునిగితే మాకేంటి అనుకుంటూ వీడియోలు చేశారు. ఏపీ, తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ పై బ్యాన్ ఉంది. కానీ తమ ఫాలోవర్లను తెలివిగా ట్రాప్ చేసి టెలిగ్రామ్ గ్రూప్ లో చేరాలని చెప్పి.. అక్కడ నిషేధిత లింకులు వేస్తూ ఇన్ స్టాల్ చేసి ఆడిస్తూ.. డబ్బులు లేకపోతే మొదటగా ప్రమోషన్ గా కొంత ఇప్పిస్తూ రొంపిలోకి దింపి నిలువుదోపిడీ జరిగిపోయేలా చేస్తున్నారు. ఏదో ఒక రోజు పాపం పండుతుంది కదా.. ఇప్పుడు తెలుగు నాట బెట్టింగ్ యాప్స్ ఇష్యూ హాట్ డిబేట్ గా మారింది.లేటెస్ట్ గా 11 మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అందరి సోషల్ మీడియా అకౌంట్లు చెకింగ్ నడుస్తోంది. డిలీట్ చేసినా సరే యూట్యూబ్, గూగుల్, ఫేస్ బుక్ కంపెనీలతో మాట్లాడి వాటిని రిట్రైవ్ చేయిస్తారు. ఆధారాలన్నీ సేకరించి చర్యలకు రెడీ అవుతున్నారు పోలీసులు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ ఎథిక్స్ లేని చెత్త వీడియోలు చేస్తున్నాడని పోలీసులు అంటున్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల ముసుగులో ఏది చేస్తామన్నా కుదరదు అంటున్నారు. ప్రెజెంట్ కొందరు ఫోన్లు స్విఛాఫ్ చేసుకుని పరారయ్యారు. ఇంకొందరు అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయారు. కానీ ఎప్పటికైనా బయటకు రావాల్సిందే కదా. మొన్నటిదాకా లోన్ యాప్ లు, వేధింపులు, ఆత్మహత్యలు. ఇప్పుడు బెట్టింగ్ యాప్ ల గొడవ. చిన్నా చితకా ఇన్ ఫ్లూయెన్సర్లే ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని అనుకున్నారంతా. కానీ డీప్ గా వెళ్తే డీల్స్ అన్నీ డీకోడ్ అవుతున్నాయి. హీరోయిన్లు, సెలబ్రిటీలు, యూట్యూబ్ స్టార్లు ఒక్కరేమిటి చాలా మందికి బెట్టింగ్ మాఫియా లింకులు తెరపైకి వస్తున్నాయి. అంతా ఇల్లీగల్. అయినా సరే డబ్బులకు కక్కుర్తి పడి.. భయం లేకుండా ప్రమోట్ చేసేశారు. కానీ ఇప్పుడు అందరి మ్యాటర్ బయటికొస్తోంది. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ కామన పబ్లిక్ కు అందుబాటులో ఉండవు. వాటి పేర్లు కూడా చాలామందికి తెలియవు. ఎక్కడుంటాయి, ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నవి పబ్లిక్ డొమైన్ లో ఉండవు. జీజూని ఫైల్స్ రూపంలో, సైబర్ సెక్యూరిటీకి దొరక్కుండా ఫోన్లలోకి చొరబడేలా డీల్ చేస్తుంటారు. ఇవన్నీ ఇల్లీగల్ వ్యవహారాలను అరటిపండు ఒలిచినట్టు చెప్పేది ఈ ఘనత వహించిన సోషల్ మీడియా స్టార్లు, సెలబ్రిటీలే. కొందరు యూట్యూబ్ లో వెబ్ సిరీస్ లు రిలీజ్ చేసే వారు కూడా వీడియోకు ముందు ఇలాంటిదే పిచ్చి యాప్ ను పరిచయం చేసి రొంపిలోకి దింపుతుంటారు.గతంలో దగ్గుబాటి రానా ? ప్రకాష్ రాజ్ కలిసి ఆన్ లైన్ రమ్మీ యాడ్ లో నటించారు. ఈ యాడ్ ద్వారా ఈ ఇద్దరూ గ్యాంబ్లింగ్ ను ప్రోత్సహిస్తున్నారని కోయంబత్తూర్ కు చెందిన ఓ సామాజిక కార్యకర్త కేసు వేశాడు. అంతే కాదు అప్పట్లో ఈ ఇద్దరి తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు కూడా వచ్చాయి. ఇప్పుడు లేటెస్ట్ ఎపిసోడ్ తో మరోసారి విమర్శలు పెరుగుతున్నాయివీళ్లే కాదు గతంలో మంచు లక్ష్మి, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ ఇష్యూస్ తెరపైకి వస్తున్నాయి. వారందరిపైనా చర్యలు తీసుకోవాల్సిందే అని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో యాంకర్ శ్యామల కూడా ఉండడంతో ఆమెను అధికార ప్రతినిధి పోస్ట్ నుంచి వైసీపీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు జనసేన నేత కిరణ్ రాయల్.ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రోవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

## ఆస్తి పన్ను సమస్యలపై రెవెన్యూ మేళా




మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 21 (ప్రజాకలం) : పట్టణంలోని పురపాలక సంఘు కార్యాలయంలో సోమవారం, బుధవారం నాడు ఆస్తి పన్ను సమస్యలపై రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ తెలిపారు. ఆస్తి పన్ను యాజమానులు ఏమైనా ఆస్తి పన్ను సమస్యలు ఉన్న పురపాలక సంఘు కార్యాలయంలో సంప్రదించి ఆస్తి పన్ను సమస్యలను పరిష్కరించుకోగలరని కమిషనర్ సూచించారు. పట్టణ ప్రజలు సదవకాశాన్ని వినియోగించుకోగలరని మోహన్ కోరారు.



# యువత దేశ కొత్త నాయకత్వానికి నాంది..

**- భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో శక్తివంతమైనది**

**- నేటి యువత భావి నాయకులుగా ఎదిగే అవకాశం- ఆర్జీ-1 జియం డి. లలిత్ కుమార్**




గోదావరిఖని, మార్చి 21: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో వికసిత్ భారత్ యువ పార్లమెంట్-2025 కార్యక్రమం శుక్రవారం జరిగిన ప్రారంభ సమావేశానికి సింగరేణి కాలరీస్ కంపెనీ, ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి లలిత్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగవ అతి శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ గా ఎదుగుతుం దన్నారు. ఆర్థిక వ్యవస్థ ప్రజల్ని పేదరికం నుండి బయట పడేస్తుందని, రైతులు ఈ దేశాన్ని ఆహార కొరత ఏర్పడకుండా ఆర్థిక రంగానికి వెన్నుదన్నుగా నిలబడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విధంగా యువత కూడా దేశానికి కొత్త నాయకత్వానికి నాంది పలకాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన యువ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించుకునే అవకాశం కల్పించినందుకు శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా. మనోహర్, నెహ్రూ యువ కేంద్రం డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ మద్దుల వెంకట రాంబాబు లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. నోడల్ అధికారి ఏ. సాంబశివ రావు మాట్లాడుతూ.. న్యాయ నిర్ణేతలు వివిధ అంశాలను పరిశీలించి మొత్తం 100 మార్కులకు పాయింట్లు వేస్తారని చెప్పారు. పోటీలో ఉన్నవారు నిర్ధారిత అంశాలలో జాగ్రత్తగా ఉండాలని కోరారు. మొదటిరోజు 75 మంది అభ్యర్థులు వచ్చి వన్ నేషన్, వన్ ఎలక్షన్ పేవింగ్ థీ వే ఫర్ వికాసిత్ భారత్ మూడు నిముషాలకు మించకుండా మాట్లాడారు. యువత ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ డా. జి సుబ్బారావు, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డా. ఏం నరేష్, డా. డి. కిరణ్మయి, డా. శారద, డా. తిరుపతి, డా.పి శంకరయ్య, పి. శ్రీదేవి, పి ఉషారాణి, డా. సురేష్, డా. స్రవంతి, ఏస్. సమత, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్ సీ సీ స్టూడెంట్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాములోరికి గోటి తలంబ్రాలు..!

**- ఒడ్లు ఒలిచిన శ్రీ సీతారామ సేవా సమితి మహిళలు**

**- శనివారం భద్రాచలం సీతారామాలయం లో అప్పగింత - గోలివాడ చంద్రకళ**

గోదావరిఖని, మార్చి 21: (ప్రజా కలం ప్రతినిధి)

పెళ్ళిళ్లలో వాడే తలంబ్రాల కోసం సాధారణంగా మామూలు బియ్యాన్ని ఎవరైనా వాడతారు.. అదే సీతారాముల కళ్యాణమైతే ఆ తలంబ్రాలకు విశిష్టత, సాంప్రదాయపు సొబగులు అద్దాలి కదా..అందుకే సాక్షాత్తూ కృతయుగంలో సీతారాముల వారి కళ్యాణం కోసం తలంబ్రాలు ఎలా సిద్దం చేశారో... ఇంచుమించు అదే భక్తిభావనతో, అకుంఠిత దీక్షతో తలంబ్రాలు తయారు చేసి భద్రాచలంలోని శ్రీరాముల వారి ఆలయానికి భక్తులు పంపించడం గత కొన్ని శతాబ్దాలుగా ఓ ఉద్యమంలా నిర్వహిస్తున్నారు భక్తులు. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని శ్రీ సీతారామ సేవా సమితి నుంచి కూడా ప్రతి ఏడాది పెద్ద ఎత్తున తలంబ్రాలు తయారుచేసి పంపిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఒక మహా క్రతువులా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 6న శ్రీరామ నవమిని ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ కళ్యాణోత్సవాలకు సాంప్రదాయబద్ధంగా శ్రీ సీతారామ సేవా సమితి మహిళలు గోటితో ఒలిచిన తలంబ్రాలను పంపించి రామభక్తులు తమ భక్తిని చాటుకుంటున్నారు. అందుకోసం ఇప్పటి నుంచే గోటితో కోటి తలంబ్రాలను ఒలిచే కార్యక్రమాలకు శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీపీసీలో శ్రీకారం చుట్టారు.

**తలంబ్రాలు చేయడంలో ప్రత్యేకత..**

తలంబ్రాలు తయారు చేయడమంటే ఒడ్లు తెచ్చి రైస్‌మిల్లుల్లో వేసి బియ్యం వేరు చేయడం కాదు అని, ఇలా చేస్తే ఇక భక్తులకు కలిగే మహాభాగ్యం ఏముంటుంది. అందుకే కృతయుగంలో ఏ విధంగా ఒడ్లను గోటితో వలిచి బియ్యాన్ని వేరు చేస్తారో.. సరిగ్గా అలాగే గోటితో వలవాలి. అన్నీ ఒకే చోట నుంచి కాకుండా ఈ మహద్భాగ్యంలో



వీలయిన ఎక్కువ ప్రాంతాల నుంచి తయారుచేసేలా చూసుకుంటారు. అందులో భాగంగానే భద్రాద్రి రామయ్య కళ్యాణానికి గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ శ్రీ సీతారామ సేవా సమితి రామభక్తులు తమ వంతు ఉడతా భక్తిగా కోటి తలంబ్రాలను గోటితో వలిచి సిద్దం చేస్తున్నారు.

**వడ్లు తెప్పిస్తున్న భూపాలపల్లి తిరుపతి, తిరుపతమ్మ**

– బద్రచలం శ్రీ సీతారాముల కళ్యాణం కోసం తలంబ్రాల వడ్లు భూపలపల్లికి చెందిన రామదాసు తిరుపతి– తిరుపత మ్మ దంపతులు స్వహస్తాలతో పండించి, ఆ వడ్లను భద్రాచలం శ్రీరాములోరి సన్నిధిలో పూజ చేసిన అనంతరం ఎన్టీపీసీ శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులకు పంపించారు. ఈ వడ్లు శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు ఒలిచి, తలంబ్రాలుగా చేస్తున్నారు. శనివారం భూపాలపల్లి రామదాసు తిరుపతి అధ్వర్యంలో భద్రాచలం ఆలయం ఈవోకు అప్పగించనున్నట్లు చంద్రకళ తెలిపారు. ఈ అదృష్ట భాగ్యం కలిగించిన రామదాసు తిరుపతికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, కొండు రమాదేవి, జనగాం రాజేశ్వరీ, ఆలయ కమిటీ చెప్యాల సత్యానారయణరావు, పాల్గొన్నారు.

# నేడు పీఎం కుసుమ్-ఎ సందేహాల నివృత్తికి వీడియో కాన్ఫరెన్స్



పెద్దపల్లి,మార్చి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పీఎం కుసుమ్-ఎ పథకం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని సూపరింటెండింగ్ ఇంజనీర్ మాధవరావు తెలిపారు.పీఎం కుసుమ్-ఎ పథకం కింద సోలార్ ప్లాంట్ల కోసం తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కోసం జిల్లా కేంద్రంలోని చీకురాయి రోడ్డు ఎదురుగా ఉన్న ఎన్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో మార్చి 22న శుక్రవారం ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎస్ ఈ మాధవరావు తెలిపారు. ఈ సమావేశంలో రెడ్కో సంస్థ ప్రతినిధులు దరఖాస్తుదారుల సందేహాలను నివృత్తి చేయ నున్నారు.కావున,దరఖాస్తు చేసుకున్న వారందరూ తప్పని సరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ మాధవరావు కోరారు.దరఖాస్తుదారులకు ఏ సమస్యలున్నా రెడ్కో కరీంనగర్ ప్రతినిధులు మరియు లోన్ కోసం సంబంధిత బ్యాంక్ ఉద్యోగులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని పరిష్కరిస్తారని ఎస్ఈ తెలిపారు.

## బీసీ బిల్లును ఆమోదింపజేయడం అభినందనీయమన్న ఏఎంసి డైరెక్టర్

ఎండపల్లి, మార్చి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేయడం అభినందనీయమని వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, విశ్వకర్మ సంఘం జిల్లా నాయకుడు పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ వ్యాఖ్యా నించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని సాహసోపేతమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ సర్కార్ తీసుకుందని అభినందించారు అన్ని రాజకీయ పార్టీలు అనివార్యంగా అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతునివ్వాల్సి వచ్చిందన్నారు.



దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే చేపట్టి,అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేసిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, ఉపాధి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయమని ఆయన వెల్లడించారు. బీసీ బిల్లు ఆమోదంపై తెలంగాణ రాష్ట్ర యావత్ బీసీలంతా కాంగ్రెస్ సర్కారుకు రుణపడి ఉంటామని ఉమ్మడి వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ తెలిపారు.

# ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**- తొలి రోజు 99.87శాతం మంది విద్యార్థులు హాజరు**

**- 10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,మార్చి21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలం లోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు.మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని,ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు.జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని,3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు15 సెంటర్లను,అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను,జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని,మొత్తం 99.87 శాతం హాజరు శాతం ఉందని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువ వికాసం పథకం యువత సద్వినియోగం చేసుకోవాలి



పెద్దపల్లి,మార్చి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీపై రుణాలు అందించేందుకు యువ వికాసం పథకం అమలు చేస్తున్నామని తెలిపారు.పథకం అమలు పట్ల పెద్దపల్లి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డి,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రావణ్,మండల అధ్యక్షులు జడల రాజు,మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు,ఎన్‌ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రణయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి పవన్ కుమార్,మండల ఉపాధ్యక్షులు రాకేష్,మహేందర్, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ




పెద్దపల్లి,మార్చి21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)మార్చి 20న శాతవాహన విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఒకటవ,మూడవ,ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులు అపూర్వ విజయాన్ని సాధించారు. బీకాం,బీఎస్సీ, బీబీఏ విభాగాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను నిలబెట్టారు. కుడిది స్వర్ణశీల 9.2 ఎస్‌జీపీఏతో కళాశాల టాపర్‌గా నిలిచారు. పొన్నం అక్షయ 9.06 ఎస్‌జీపీఏ,ఎల్లంకి వైష్ణవి 9.0 ఎస్‌జీపీఏ,పులిపాక సంతోషిని 9.18 ఎస్‌జీపీఏ,సమీనా 9.06 ఎస్‌జీపీఏ, తలారి సహస్ర 9.0 ఎస్‌జీపీఏ,జాపతి అక్షయ 9.0 ఎస్‌జీపీఏ,సందనవేణ మనీషా 9.0 ఎస్‌జీపీఏ,కల్ల పెల్లి అక్షిత 9.0 ఎస్‌జీపీఏ సాధించారు. వీరితో పాటు మరో 72 మంది విద్యార్థులు 8.0 కంటే ఎక్కువ ఎస్‌జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల అద్భుతమైన ప్రతిభను కొనియాడారు. ప్రతి సెమిస్టర్ లోనూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జె.రవీందర్,అధ్యాపక బృందం విద్యార్థులన అభినందించి వారిని ప్రోత్సహించారు. ఈ విజయం కళాశాల యొక్క నాణ్యమైన విద్యకు నిదర్శనం అని వారు పేర్కొన్నారు.

## గ్యాస్ ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

**- బాదితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి**

పెద్దపల్లి,మార్చి21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన విలాసాగరం రాజమ్మ (45) మార్చి15న తన ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ ప్రమాదానికి గురయ్యారు. గ్యాస్ స్టవ్ నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆమె శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి.ప్రస్తుతం రాజమ్మ సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె చికిత్సకు అయ్యే ఖర్చు భరించే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.



అంతేకాకుండా,గ్యాస్ ప్రమాదానికి కారణమైన గ్యాస్ కంపెనీ రాజమ్మకు తగిన పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై అధికారులు స్పందించి,రాజమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## ఆర్జీ.1 ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ సంక్షేమాదికారులతో సమావేశం

గోదావరిఖని, మార్చి 21: (ప్రజా కలం ప్రతినిధి) ఆర్జీ.1 ఏరియాలోని గనులు, డిపార్ట్ మెంట్స్ లలో పని చేస్తూ గైర్హాజర్ ఉద్యోగుల గురించి, సిఎంపిఎఫ్ నామినేషన్లు పెండిగ్ కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై అన్ని గనుల సంక్షేమాదికారులతో డిజిఎం పర్సనల్ దేవరకొండ కిరణ్ బాబు పర్సనల్ అధికారులు, సంక్షేమాదికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్.జి 1 ఏరియా కార్మికులకు సంబందించిన పలు అంశాల గురించి చర్చించటం జరిగింది. పదవి విరమణ పొందినఉద్యోగుల టర్మినల్ బెన్ ఫిట్స్ చెల్లింపు, పెన్షన్ సంబంధిత సమస్యలు, ట్రాన్స్ ఫర్, విధులకు గైర్హాహాజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు, హాజరు శాతం పెంచుటకు చేపట్టవలసిన ప్రణాలికలు, సి.ఏం.పి.ఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియమకాలు, క్వార్టర్ అలాట్ మెంట్, కోర్ట్ కేసుల వివరాలు, బదిలీలకు సంబందించిన, అర్జీ.1 లోని ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన, ఉద్యోగులకు చెందవలసిన సంక్షేమ సదుపాయాలు, బెన్ ఫిట్స్ గురించి ఈ సమావేశంలో చర్చించటం జరిగింది. ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పి.ఓ సారంగపాణి, హనుమంత రావు, సంక్షేమ అధికారులు రవీంధర్, గణేశ్, ఇక్బాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి తో..
## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

గోదావరిఖని, మార్చి 21: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, రామగుండం నియోజకవర్గ సమస్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారని శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి కార్మికుల సమస్యలు, మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులు, రామగుండం పారిశ్రామికాభివృద్ధి, పట్టణ ప్రగతి, రోడ్లు, డ్రైనేజీ, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య సేవల విస్తరణ వంటి ముఖ్య అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించాలని నిర్ణయించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అసెంబ్లీలో చర్చలు జరపడం, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.

## ఖని స్వీట్ హౌస్ బేకరీల లో తనిఖీలు..

### - జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు



గోదావరిఖని, మార్చి 21: (ప్రజా కలం ప్రతినిధి)పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు శుక్రవారం నగరంలోని బేకరీలు, స్వీట్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. నాణ్యతా లోపంతో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్న ఒక బేకరీ, మరొక స్వీట్ షాపు నుండి రూ 20,000/- జరిమాన విధించారు. అలాగే మరో బేకరీ నుంచి నిషేధిత ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించినా, నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పైరు నేల మట్టం

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి మార్చ్ 21: బుగ్గారం మండలం లోని బుగ్గారం,వెల్గొండ గ్రామాల్లో రైతులు అధికంగా ఈ వేసంగి మక్కజొన్న సాగు చేసారు. ప్రతి సారి వరి సాగు చేయడం వల్ల తెగుళ్ళు ఎక్కువ ఆశించి పంట దిగుబడి తక్కువ వస్తుండటం వల్ల రైతులు ఈ సరి పంట మార్పిడి చేసి అధికంగా మొక్కజొన్న సాగు చేసారు. పంట మరో 15రోజులు ఐతే చేతికాందే సమయం లో వర్షం రావడం వల్ల గాలి వియడం వల్ల పంట అంతా నెలా మట్టం ఐనది.దాదాపు రైతులు సాగు చేసిన మొక్కజొన్న లో కొందరి రైతులకు 80 శాతం వరకు నెలా కోరగా మరికొందరిది 40శాతం వరకు పడిపోయావి. దీంతో రైతులు తీవ్ర నష్టం పోతున్నారు. నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.



## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు
### - మెట్ పల్లిలో బీసీ బిల్లు ఆమోదం పట్ల కాంగ్రెస్ నేతల సంబరాలు



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 21 (ప్రజాకలం) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోద ముద్ర వేసిన సందర్భంగా శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ నేతలు సంబరాలు నిర్వహించారు. విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర పడటం ఎస్సీ వర్గీకరణ ఆమోద ముద్ర పై పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు కృషి చేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారని, తాము బాధ్యతలు చేపట్టగానే 4 ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామని అన్నారు. బీసీ రిజర్వేషన్లు 37 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహరించుకుని 42 శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తెలిపారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గం గంగాధర్, మద్రి సహాదేవ్, యామ రాజయ్య, పిప్పెర రాజేష్, పన్నాల మాధవ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, పల్లికొండ ప్రవీణ్, ఎండీ రైసొద్దిన్, వెల్ముల శ్రీనివాస్, వకీల్, జెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ కృషి ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్
### - కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలంకరణ
### - మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం - సంబరాలు జరుపుకున్న నాయకులు




కాల్వ శ్రీరాంపూర్,మార్చి21:(ప్రజా కలం ప్రతినిధి)ఎస్సీ కులాల రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల పలువురు దళిత సంఘాల నాయకులు స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు.శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఎస్సీ కులాల రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు ఆమోదం కోసం గత 30 ఏళ్లుగా అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పలువురు దళిత సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు.ఆనందోత్సాహాల మధ్య వేడుకలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాట్లాడుతూ గత ముప్పై ఏళ్ళుగా సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఎస్సీ కులాల వర్గీకరణ కోసం అవిశ్రాంతంగా పోరాటం చేశారని,ఆయన కృషి ఫలితమే ఎస్సీ కులాల వర్గీకరణ అన్నారు.మందకృష్ణ మాదిగ అనేక నిర్బంధాలను,ఒత్తిడిలను ఎదుర్కొని చివరకు విజయం సాధించారన్నారు.30 ఏళ్ల ఉద్యమకాలంలో అనేకమంది దళిత వీరులు అమరులైనారని వారికి ఈ సందర్భంగా అంబాల రాజేందర్ ఇతర దళిత నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్,మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్,అక్కపాక తిరుపతి,మాజీ సర్పంచ్ తులా మనోహరావు,తూండ్ల రాజయ్య,బర్ల తిరుపతి,దంతనపల్లి స్వామి,దంతనపల్లి ధర్మయ్య,మంతెన రామస్వామి,చలిగంటి స్వరూప,బొట్కు రవీందర్,అల్లం దేవేందర్,రానవేన శ్రీనివాస్,సబ్బని రాయమల్లు,పాల రాజేశం, పాలశంకర్,తూండ్ల రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు నిధులు(ఈజిఎస్) మంజూరు

రుద్రంగి, మార్చి 21, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్లా జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అభివృద్ధిలో భాగంగా నూతన సిసి రోడ్డు సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి రూ. 59 లక్షల ఈజీఎస్ నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగ నిధులు విడుదలకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు రుద్రంగి మంజల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## డిగ్రీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, మార్చి 21 (ప్రజాకలం) :గురువారం ప్రకటించిన శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. భీమనాతి శివాని ఎంపీసీఎస్ లో 9.46 జిపిఏ, చింతకుంట హాసిని బి జెడ్ సి లో 9.45 జిపిఏ, చేపూరి శ్రీవల్లి ఎం ఎస్ టి డి ఎస్ లో 9.3 జిపిఏ, బత్తుల ప్రవళిక బి జెడ్ సి లో 9.1 జిపిఏ, సిరికొండ వైష్ణవి బీకాం కంప్యూటర్లో 9.16 జిపిఏ, కేతిరెడ్డి వైష్ణవి ఎం ఎస్ టి సి ఎస్ లో 9.12 జిపిఏ, ఆసిమా నిషాత్ బీ జెడ్ సి లో 9.11 జిపిఏ సాధించి యూనివర్సిటీలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ, అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటేనే భవిష్యత్తు




మెట్ పల్లి (కోరుట్ల) ప్రతినిధి, మార్చి 21 (ప్రజాకలం) :రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో బికాం చదువుతున్న విద్యార్థులకు మార్చి 10 నుండి 21 వ తేదీ వరకు 11 రోజులపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఫైనాన్షియల్ అకౌంటింగ్ స్కిల్స్ గురించి ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ జెన్పాక్ట్ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా కళాశాల యాద రామకృష్ణ కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రకాల నైపుణ్యాలు పెంచుకొని అధునాతన టెక్నాలజీ సహాయంతో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించవచ్చని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జన్పాక్ట్ కంపెనీ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్లు తేజ్ బహదూర్ ,అన్షుమాన్, కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ, అంజయ్య గౌడ్, ప్రిన్సిపల్ బెజ్జరపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



రుద్రంగి, మార్చి 21, (ప్రజాకలం ప్రతినిధి) ఏబిసిడి వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి అన్ని పార్టీల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ సేవలు మరువలేనివని ఆయన పోరాట ఫలితంగా వికలాంగులకు పెన్షన్ ఆరోగ్య శ్రీ పథకం ప్రస్తుతం ఏబిసిడి వర్గీకరణ ఇలాంటి ఫలితాలు సాధించుకోవడం జరిగిందని ఆయనను ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కు మోహన్, జక్కు లింగారెడ్డి,తుం రవీందర్, బాధనవేని రాజారాం, జులా భూమన్న నాయకులు శంకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆశీస్సులు తెలిపిన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ..

గోదావరిఖని, మార్చి 21: (ప్రజా కలం ప్రతినిధి)

స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టార్ -2 కు చెందిన 10వ తరగతి పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులను సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి. శ్రీనివాస్ కొత్తగూడెం నుండి విచ్చేసి స్వయంగా విద్యార్థులను శుక్రవారం వారి పరీక్షా కేంద్రాల్లో ప్రత్యేకంగా కలిసి పరీక్షలు బాగా రాసి 100%ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరీక్ష సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒత్తిడికి గురికాకుండా పాటించవలసిన నియమాలను వివరించి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని,ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ సి అండ్ ఎండి బలరాం ఆశీస్సులు కూడా మీకు ఉంటాయన్నారు. ఆయన వెంట పాఠశాల హెడ్మాస్టర్ బి.శ్రీనివాస్, తెలుగు ఉపాధ్యాయుని ఎ. శశికళ, పూర్ణ చందర్ ఇతర ఉపాధ్యాయులు పరీక్షలు చక్కగా రాయాలని విద్యార్థులను దీవించారు.



## భాగ్య నగర్ రైలు తర్వాత సికింద్రాబాద్ వెళ్లేందుకు నూతన రైలు ప్రారంభించాలి..

### - నవజీవన్, హమ్ సఫర్, తమిళనాడు, జైపూర్, దక్షిణ్ రైళ్లను రామగుండం స్టేషన్ లో నిలపాలి
### - రామగుండంలో రైల్వే ఆధారిత పరిశ్రమల స్థాపన ఏర్పాటు చేయాలి
### - సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ నాయకుడు

గోదావరిఖని, మార్చి 21: (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్టంలోనే కోల్ ఇండస్ట్రియల్ ఏరియాగా కోల్ కారిడార్గా పేరొందిన ప్రాంతం రామగుండం పారిశ్రామిక ప్రాంతం అందులో భాగంగా రామగుండం రైల్వే స్టేషన్ నాలుగవ అతి పెద్ద స్టేషన్ గా పేరొందిందని కావున పలు కొత్త రైలు వేయవలసి ఉందని, నడుస్తున్న రైళ్ళను నిలుపుదల చేయవల్సిన అవసరం ఉందని శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనజర్ అరుణ్ కుమార్ జైన్ రామగుండం రైల్వే స్టేషన్ విచ్చేసిన సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర లు కలిసి పలు ప్రధాన సమస్యలు తో కూడిన వినతిపత్రం ను జీఎం కు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ.. భాగ్యనగర్ రైలు తరవాత ఒంటిగంట వరకు సికింద్రాబాద్ వెళ్లేందుకు రైళ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రాంతంలో సింగరేణి, ఆర్ఎఫ్సిఎల్, ఎన్టీపిసి, నగర పాలక సంస్థ, మరియు కేశరం సిమెంట్ ఫ్యాక్టరీ లాంటి పరిశ్రమలు ఉన్నాయని అందులో పనిచేసే సిబ్బంది తో పాటు ఇతర వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్థులు, ప్రజలు, ప్రయాణికులు నిత్యం హైద్రాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు వెళ్తుంటారని ఉదయం 8 లేదా 9 గంటలకు మరొక నూతన ట్రైన్ ప్రారంభిస్తే అందరికి అందుబాటులోకి వస్తుందని వారికి తెలిపారు. అదే విధంగా సుమారు గత 35 సంవత్సరాల నుంచి నిలుపుదల ఉన్న దక్షిణ రైలు నిలుపుదలను ఈ మధ్యనే ఎత్తివేయడం బాధాకరం అని దానివల్ల ప్రయాణికులు



అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే దక్షిణ్ రైలు నిలుపుటకు అమలు చేయాలి అని కోరడం జరిగిందన్నారు. అదే విధంగా నవజీవన్, హమ్ సఫర్, తమిళనాడు, జైపూర్ రైళ్లను రామగుండం రైల్వే స్టేషన్ లో నిలుపుదలకు అనుమతి ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక ప్రాంతం అయిన రామగుండంలో రైల్వే ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి చేయగలరని అన్ని రకాలుగా వనరులున్న ప్రాంతంగా పేరుందని, రైల్వే అధారిత పరిశ్రమలు ఏర్పాటుకు అనుగుణంగా ఉంటుందని తమరి దృష్టికి తీసుకస్తున్నాం అని పేర్కొన్నారు. రామగుండంలో మూసివేసిన లోకో ట్రిప్ షెడ్డును తిరిగి నిర్మించాలని, రామగుండం రైల్వే స్టేషన్లో కాంట్రాక్టు ప్రాతిపాదికన పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికులకు నేరుగా వారి ఖాతాలోకి వేతనాలు పడేలా చూడాలని కోరడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలోనే ఆటో క్యాబ్ డ్రైవర్లకు రెస్ట్ రూములు నిర్మించాలని, ముఖ్యంగా రామగుండంలో ఉన్నటువంటి రొటీన్ ఓవరహౌల్ షెడ్డు (ఆర్ఓహెచ్) షెడ్యూల్ విస్తరించాలి అన్నారు. అలాగే రాబోతున్న అతి పెద్ద పండగ శ్రీరామ నవమి పురస్కరించుకొని కాగజ్ నగర్ నుండి భద్రాచలం వరకు ప్రత్యేక రైలు నడిపించాలని కోరారు. రోజు రోజుకి రామగుండం రైల్వే స్టేషన్ ప్రాధాన్యత తగ్గించడం తగ్గుతూ వెళ్తుందని దీనికి కారణమైన అధికారులను కఠినంగా శిక్షించాలని, వివిధ రకాల సాకులు చూపుతూ రామగుండంకు రావాల్సిన రైల్వేకు సంబంధించిన సంస్థలను విజయవాడ, మరియు కాజిపేట తరలించుకపోవడం బాధాకరం, కావున ఇప్పటికైనా పై విషయాలను మీ దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన డిమాండ్ చేశారు.

## కారుణ్య నియామకాలు చేపట్టడం పట్ల హర్షం

కాల్వ శ్రీరాంపూర్,మార్చి21:(ప్రజాకలం ప్రతినిధి)పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 12 మంది కారుణ్య నియామకాల ప్రక్రియ ఎట్టకేలకు సుఖాంతమైంది.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జిల్లా పరిషత్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న వారికి కారుణ్య నియామకాలు చేపట్టిన విషయం విధితమే.తెలంగాణ పంచాయతీ రాజ్ ఉద్యోగుల మినిస్ట్రియల్ సంఘం జిల్లా అధ్యక్షుడు రంగు రవి,ప్రధాన కార్యదర్శి కె.మనోహర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి,జిల్లా ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కారుణ్య నియామకాలు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న తరుణంలో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించిందని వారు తెలిపారు.

## సీసీ కెమెరా లను పరిశీలించిన ఎస్సై..



మల్లాపూర్ మార్చి 22 (ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కొత్త ధాంరాజ్ పల్లి గ్రామంలో మజీద్ లో నూతనంగా అమర్చిన సీసీ కెమెరా లను మల్లాపూర్ ఎస్సై కొసన రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండగ ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. వారితో పాటు సీసీ కెమెరా నిర్వాహకులు కూన రాకేష్,మొహమ్మద్ ఆఫ్సార్,మొహమ్మద్ తకియొద్దీన్,మొహమ్మద్ అన్వర్,మొహమ్మద్ అమీన్, మొహమ్మద్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు...



మల్లాపూర్ మార్చి 22 ( ప్రజా కలం ప్రతినిధి) సబ్ మీషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ స్కీమ్ కింద మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయి అని వ్యవసాయ అధికారిని లావణ్య తెలిపారు. మల్లాపూర్ మండలానికి కి భ్యాటరీస్ప్రేయర్స్-8, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ -8, రోటవెటర్స్-4 , కల్టివేటర్స్ -5 అందుబాటు లో ఉన్నాయి అని మహిళా రైతులు అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం మల్లాపూర్ నందు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యం లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం...



మల్లాపూర్ మార్చి 22 ( ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, బీసీ పెద్దమ్మ వాడ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి సిసి రోడ్లను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ 27 లక్షల తో సీసీ రోడ్లు మంజూరు చేశారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి లింగ స్వామి గౌడ్ మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో కూడిన రోడ్లను ప్రజలకు అందిస్తున్నట్లు తెలపడం జరిగింది. అధికారం లేకపోయినప్పటికీ ప్రజల సంక్షేమమే ప్రధాన ఏజెండాగా పనిచేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సంజయ్ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరు పై స్థానిక బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేయడంతోపాటు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం..

**- కరోనా కష్టకాలం లో సేవలు ప్రశంసనీయమని కితాబు**

**- సేవలను కొనియాడిన అధికారులు, ఉద్యోగులు**

గోదావరిఖని, మార్చి 21 : (ప్రజాకలం ప్రతినిధి) బుచ్చన్న చేసిన సేవలను కొనియాడిన సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు. ఈ మధ్యకాలంలో తార ఆర్ట్స్ అకాడమీ అందజేసిన సేవా పురస్కార్ స్వీకరించిన సింగరేణి ఆర్జీవన్ సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి, స్కాట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధి కుందూరు బుచ్చయ్య సేవలను



గుర్తు చేస్తూ శుక్రవారం ఉదయం సెక్టర్ 1 సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసులో ఎస్సీ వరప్రసాద్, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఐఎన్టీయూసీ నాయకులు బుచ్చయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక నాయకులు, ఉద్యోగులు బుచ్చయ్య చేసిన సేవలను ప్రశంసించారు. కరోనా కష్టకాలంలో ఇంటి సభ్యులే పట్టించుకోని ఆనాటి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవ చేయడం మానవతా హృదయపు గొప్పసేవకు తార్కానమని కొనియాడారు. రాబోవు రోజుల్లో విధుల్లో, సేవలో ఇతర రంగంలో గొప్ప పేరు తెచ్చుకొని మరిన్ని అవార్డులు, రివార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కచ్చుకాయల సదానందం, గుండేటి శ్రీను, పూసాల శ్రీనివాస్, తుమ్మ రవి, మల్లేష్, తిరుపతి, రాజయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

**- కులవృత్తిని నమ్ముకొని పేదరికంలోని మగ్గుతున్న రజకులు**

**- అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదు**

**- ప్రభుత్వ బడ్జెట్లో రజకులకు ప్రాధాన్యత కల్పించాలి**

**- రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము**

అనంతగిరి మండలం మార్చి 21 (ప్రజా కలం):

రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు రజక వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి ఆధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నాయిని ప్రభుత్వం సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రజకుల సంక్షేమానికి రూ.1000 కోట్లు కేటాయించాలను రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము విజ్ఞప్తి చేశారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025-06 సంవత్సర బడ్జెట్ లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ.200 కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు ఉచిత విద్యుత్ పథకానికి రూ.150 కోట్లు సంక్షేమ మోడ్రన్ ధోబీ ఘాట్లు నిర్మాణానికి కేవలం రూ.50 కోట్లు ఏర్పాటు చేశారు ఇప్పటికే రాష్ట్రంలో 4000 రజక సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు రజక వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ రజక వృత్తి దారుల కోరుకుంటున్నారు మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ



ధోబిఘాట్లను నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ 10 లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు వృత్తి పనిలోవృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలనని రాము కోరారు

## సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



అనంతగిరి మండలం మార్చి 21 (ప్రజా కలం)

మండల పరిధిలోని వసంతపురం ఆవాస గ్రామమైన తెల్లబండలో శుక్రవారం 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకుడు బుర్ర పుల్లారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యురాలిగా ఉత్తమ్ పద్మావతి రెడ్డి గెలిచిన అనతికాలంలోనే మండలాన్ని జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు ఇటీవల కాలంలో డబల్ రోడ్లు మంచినీటి సౌకర్యం తో పాటు మండలంలోని అన్ని గ్రామంలో సుమారు కొటి రూపాయలతో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతుల వెంకయటయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు సైదా కార్యదర్శి లక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ఆన్లైన్ బెట్టింగ్ కార్యక్రమాలకు పలుపడితే కఠిన చర్యలు

**- ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ ల దృష్ట పలు సూచనలు చేసిన మోమిన్ పేట్ సిఐ జి. వెంకట్**

వికారాబాద్ జిల్లా మార్చి 21(ప్రజాకలం ప్రతినిధి )

ఆన్లైన్ బెట్టింగ్ లు ఆడేవారు ఎంతటివరైనా వదిలి పెట్టేది లేదని మోమిన్ పేట్ సిఐ జి. వెంకట్ అన్నారు.శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... మోమిన్ పేట్,మర్పల్లి,నవాబ్ పేట్ మండల ప్రజలకు తెలియజేయు విషయం పై నేటి నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లని కొంతమంది వ్యక్తులు ఆసరాగా చేసుకుని అక్రమంగా బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇట్టి విషయంపై మోమిన్ పేట్ సీఐ జి వెంకట్ ప్రత్యేక దృష్టి సారించి మోమిన్ పేట్,మర్పల్లి,నవాబ్ పేట్ మండల పరిధిలో సాధారణ దుస్తులులో ఉన్న పోలీస్ వారిచే స్పెషల్ టీంలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడి ఎంతోమంది తమ కుటుంబాన్ని రోడ్డున పడేలా చేస్తున్నారని బెట్టింగ్ పాల్పడే వారిని మరియు బెట్టింగ్ నిర్వహించే వారిని టెక్నికల్,స్పెషల్ టీం లా సహకారంతో గుర్తించి ఇట్టి వ్యక్తులపైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. అదేవిధంగా కొంతమంది ప్రభుత్వం నిషేధించిన బెట్టింగ్ యాప్లని వినియోగిస్తున్నారని మరియు ఆన్లైన్ లో బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడుతున్నారని ఇటీవల ఇట్టి బెట్టింగ్ యాప్ లని ప్రమోట్ చేసిన వారిపై




కేసుల నమోదు అయినాయని, అదేవిధంగా ఇట్టి బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడే వారి పైన కూడా కేసులు నమోదు అవుతాయని చెప్పడం జరిగింది. ఇట్టి బెట్టింగ్ కి పాల్పడే వారి యొక్క వివరాలు తెలిసినట్టయితే 100 నెంబర్ కి గాని ,సి ఐ మోమిన్ పేట్ 8712670036 నెంబర్ కి గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని మోమిన్ పేట్ సిఐ జి. వెంకట్ అన్నారు.

## వరి పంటలను సందర్శించిన మండల వ్యవసాయ శాఖ అధికారి



పాలేరు మార్చి 21( ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండలం పరిధిలోని శుక్రవారం మునగేపల్లి గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారినణి శ్రీమతి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో కాండం తొలిచే పురుగును గమనించడం జరిగిందని రైతుల సకాలంలో గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టవలసిందిగా కోరారు.కాండం తొలిచే పురుగు తల్లి ఆడ పురుగులు ముదురు గోధుమ/ఎండు గడ్డి/పసుపు రంగులో, ముందు జత రెక్కలపై నల్లటి మచ్చలు కలిగి ఉంటాయనీ ,గోధుమ రంగు వెంట్రుకలతో కప్పబడిన గ్రుడ్ల సముదాయం ఆకు కొనలపై కనపడుతుందనీ, వరిని ఆశించే కాండం తొలిచే పురుగు, పంటను నారుమడి నుండి ఈనే దశ వరకు ఎప్పుడైనా ఆశించే అవకాశం ఉంటుందనీ నారు మడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వులు ఎండి చనిపోతాయనీ అంకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే, ఈనే దశలో గింజలకు పోషక పదార్థాలు అందక, గింజలన్నీ తాలు గింజలుగా మారి తెల్ల కంకులు ఏర్పడతాయనీ తెలిపారు. ఉధృతిని బట్టి, సస్యరక్షణ మందులైన క్వినాల్ ఫాస్ 2 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2 గ్రా. లేదా టెట్రానిలిప్రోల్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలనీ సూచించారు.

## ఎడవల్లి భద్రమ్మ మరణం తీరనిలోటు - తుంబూరి దయాకర్ రెడ్డి

పాలేరు మార్చి 21 ( ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎడవల్లి వెంకట్ రెడ్డి తల్లి భద్రమ్మ శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, భద్రమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణరెడ్డి, రామసహాయం నరేష్ రెడ్డి, బజ్జూరు వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి

**- ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా**

ఎండపల్లి, మార్చి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తుతం నిర్వహిస్తున్న బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ కు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత పాలకులు నిరుపేద ఆర్యవైశ్యులను పట్టించుకోలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా కార్పొరేషన్ చైర్మన్ గా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కాల్వ సుజాతక్కను చైర్మన్ గా నియమించడం



అత్యంత అభినందనీయమని పేర్కొన్నారు. దీనికిగాను యావత్ తెలంగాణ రాష్ట్ర నిరుపేద ఆర్యవైశ్యులంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ సర్కార్ కు రుణపడి ఉంటామని ఆయన అన్నారు. అలాగే ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ఆదుకోవాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద ఆర్యవైశ్య యువకులకు ప్రాధాన్యత కల్పించి, రుణ సాయం అందించాలని సముద్రాల రమేష్ గుప్త కోరారు.

## గుల్లకోట బుర్ర శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



ఎండపల్లి, మార్చి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన బుర్ర శంకరయ్య గౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి కుటుంబాన్ని పరామర్శించి బుర్ర శంకరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమం లో ఎండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ మారం జలెంధర్ రెడ్డి పడిదం వెంకటేష్ నారాయణ మేరుగు జానీ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఆస్తి పన్ను చెల్లింపు

పెద్దపల్లి,మార్చి21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఆస్తి పన్ను బకాయి అయిన రూ.6,22,380 లను శుక్రవారం మున్సిపల్ కార్యాలయానికి చెల్లించింది. రెవెన్యూ డివిజన్



అధికారి గంగయ్య,ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ కి అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఆర్డీఓ గంగయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్,బిల్ కలెక్టర్ అజయ్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన పది పరీక్షలు

**ప్రశాంత వాతావరణం లో పరీక్షల నిర్వహణ: పేట మండల విద్యాధికారి వెంకటేశం**



మెదక్ జిల్లా, మార్చ్ 21, పెద్ద శంకరం పేట, ప్రజా కలం ప్రతినిధి విద్యార్థుల జీవితం లో మొదటి మెట్టు అయిన పది పరీక్షలు ప్రారంభమయ్యాయని, ఈ రోజు నుండి ఏప్రిల్ 3 వ తేదిన ముగిస్తాయని పెద్ద శంకరం పేట మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 195 మరియు బాలికల ఉన్నత పాఠశాలలో 200 కలిపి మొత్తం 395 మంది విద్యారులు పరీక్షలు రాస్తున్నారని , వారికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్నీ రకాల వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఒత్తిడి, భయం లేకుండా ప్రశాంతంగా పిల్లలు పరీక్షలు రాసి, మంచి ఉత్తీర్ణతసాధించి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు.

## ఎంపీడీవోకి వినతి పత్రం అందించిన గ్రామపంచాయతీ సిబ్బంది

అనంతగిరి మండలం మార్చి 21 (ప్రజా కలం)మండల పరిధిలోని గ్రామపంచాయతీ సిబ్బందికి సంబంధించి మండల జిపి యూనియన్ అధ్యక్షుడు దేగ హనుమంత్ జి పి కార్మికులు కలిసి ఎంపీడీవో సుష్మా కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది రాష్ట్ర బడ్జెట్ సమావేశాల



సందర్భంగా ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందికి ఇచ్చిన హామీల ప్రకారం వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ బడ్జెట్లో కేటాయించిన విధానం గా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఒత్తిడి చేయాలని ఈ సమస్య పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి భాగంగా25వ తారీఖున గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ హాజరు కాగలరని తెలుపుతూ ఇట్టి కార్యక్రమానికి వెళ్ళుట కొరకు అనంతగిరి మండలం ఎంపీడీవో సుష్మా కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో డి హనుమంతు యాదవ్ ఎన్ ఉపెందర్ కె కిరణ్ కె ఏసమ్మ కె రేణుక సిహెచ్ ఉమారాణి పాల్గొన్నారు

### అయ్యప్ప దేవాలయంలో అంగరంగ
## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన



(నందిగామ మార్చ్ 21 ప్రజాకలం ప్రతినిధి) నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా శుక్రవారం ఉదయం హోమం చేసిన అనంతరం ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించి అభిషేకాలు చేసి వేద పండితుల మంత్రోచ్చారణతో అయ్యప్ప మాలలు ధరించిన స్వాముల శరణు ఘోషలతో శ్రీ శ్రీ శ్రీ గిరీష నాయర్ గురు స్వామి ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగినది. అనంతరం ధ్వజస్తంభ దాత వేణుగోపాల్ కుటుంబాన్ని వేద పండితులు ఆశీర్వదించి దీవించారు. రంగారెడ్డి జిల్లా మాజీ ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ధ్వజస్తంభ దాతను కె వేణుగోపాల్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు

### నందిగామ మండల కేంద్రంలోని పదవ తరగతి
## పరీక్ష సెంటర్ వద్ద భారీ బందోబస్తు



(నందిగామ మార్చ్ 21 ప్రజాకలం ప్రతినిధి) నందిగామ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ గత కొన్ని సంవత్సరాలుగా పరీక్షా కేంద్రంగా ఏర్పడింది శుక్రవారం ఉదయం మొదటి రోజు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నయని పరీక్షల నేపథ్యంలో ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ సింగ్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ లు పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా పొంగులేటి సుధాకర్ జన్మదిన వేడుకలు



పాలేరు మార్చి 21( ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి మండల కేంద్రంలోని శుక్రవారం భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్చార్జి మరియు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ పొంగులేటి గులేటి సుధాకర్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక కూసుమంచి బస్టాండ్ సెంటర్లో బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచడం జరిగినది.
ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బెల్లం మురళి, మంద చంద్రశేఖర్ గౌడ్, మహేంద్ర నాయక్, దాసరి దుర్గయ్య, బద్దం వెంకటరెడ్డి, పిట్టల వేణు, గుండా విజయ్ పాల్ రెడ్డి, అదేపు మధు, దాసరి శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్లో ఎస్.ఎస్.సి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి )మార్చ్ 21:
పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమవగా, తొలి రోజునే కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం ల నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు.ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. కాగా, జిల్లాలో 22,774 మంది విద్యార్థిని, విద్యార్థులకు గాను తొలి రోజున 22,715 మంది పరీక్షకు హాజరయ్యారని, 59 మంది గైర్హాజరు అయ్యారని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కవిత ఉన్నారు.



## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 21:
ఆర్మూర్ మండలం పెర్కిట్ లో గల ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్, మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉర్దూ మీడియం స్కూల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించి క్లాసులను పరిశీలించారు. విద్యార్థినుల విద్యావిషయక సామర్థ్యాన్ని పరీక్షించారు. జ్యోతిబాపూలే పాఠశాలలో కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాల పరిమితి ముగిసిన వాటిని వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల సముదాయాన్ని, తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆశ్వాఖుల్లా, ముక్తార్ సింగ్, సృజన, స్థానిక అధికారులు ఉన్నారు.




## భూటాన్ లో "అంతర్జాతీయ హెప్పినెస్ డే" సక్సెస్

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 21:
అంతర్జాతీయ సంస్థఐన యూ.ఎన్.ఓ 2012వ ఏటా భూటాన్ దేశాన్ని "హెప్పినెస్ దేశం" గా గుర్తించిన విషయం తెల్సిందే. అసోసియేషన్ ఆఫ్ బుద్ధిష్ట్ టూర్ ఆపరేటర్స్, బి.ఎస్.ఐ సంయుక్తంగా "అంతర్జాతీయ ఆనందోత్సవం" భూటాన్ దేశ రాజధాని తీంపు సిటీలోని ఓ హెూటల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. దీనికి ఇండియా నుంచి మాజీ యూజిసి చైర్మన్ ప్రో. సుఖ్దేవ్ థోరాత్, టూర్ ఆపరేటర్స్ చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య, ప్రొఫెసర్ లింబాద్రి, భూటాన్ న్యూ కాలేజీ ప్రొఫెసర్ కుంజాగ్ దుఖ్ను, బిఎస్ఐ జాతీయ అధ్యక్షులు చంద్రబోధి పాటిల్, తెలంగాణ అధ్యక్షులు పరందాములు పాల్గొన్నారు. ముఖ్య అతిథిఐన థొరాత్ మాట్లాడుతూ వెస్ట్రన్ ఫిలాసఫీ వ్యక్తి గురించి భౌతికార్థిక వ్యవహారాల తప్ప, మానసిక వ్యవహారం ద్వారా లభించే సంతృప్తిని నిర్లక్ష్యం చేస్తోంది. మరోవైపు బుద్ధిజం సమూహం గురించి, వ్యక్తి మంచి ఆచరణ ఇతరులకు కళ్యాణం చెకూరెల బోధిస్తుంది. ఈ దేశం బౌద్ధ దేశం కావడం మూలన వీటిని ప్రత్యక్షంగా అమల్లో పెట్టడం వల్ల స్థానిక ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఫలితంగా భూటాన్ రాజు అనేక ప్రయత్నాల వల్ల యూఎన్ఓ 2012వ ఏటా హెప్పినెస్ దేశంగా ప్రకటించింది. రాజుకు సెల్యూట్ చేశారు. ఐతే దానికి మొత్తం 32, కానీ 9 ఇండికేటర్స్ ప్రముఖ్యంగా విధించింది. ఇంతేగాకుండా హెప్పినెస్ అనేది కేవలం బౌద్ధ ఫిలాసఫీ వల్లనే సాధ్యమౌతుందన్న పలు చారిత్రాత్మమైన విషయాల్ని ఆయన వివరించారు. లక్ష్మయ్య మాట్లాడుతూ మార్చి 20న ప్రపంచంలో తొలిసారిగా హెప్పినెస్ డే జర్పడం చాలా గొప్ప విషయమని, విశ్వానికే దశదిశ ఇచ్చిన ఈ సమ్మేళనం అంటూ కొనియాడారు. లింబాద్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అనేక దేశాలతో పాటు ఇండియాలో కూడా ప్రజలు తప్పక ఉత్సవం వలే జరుపనున్నట్లు వెల్లడించారు. కుంజాగ్ మాట్లాడుతూ హెప్పినెస్ అనేది ఏడాదిలో ఒకె రోజు కాదు, ప్రతి రోజు సంతోషంగా ఉండాలి ఇతరులను కూడా ఆనందంగా ఉంచాలంటూ భూటాన్ సాంప్రదాయాన్ని చక్కగా బోధించారు. పరందాములు మాట్లాడుతూ బీహార్లోని బోధగాయ లోని మహాబోధి బుద్ధ విహార్ తమ బుద్ధిస్టులకే చెందాలని చేసున్న ఉద్యమానికి భూటాన్ దేశం మద్దతు పల్కాలని కోరారు. అతిథులకు "తెలంగాణ పోచంపల్లి శాల్వ" తో సన్మానించారు. సభకు డాక్టర్ బాసు, మనీ వాంగ్ లు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. హాజరైన ప్రతినిధులకు నిర్వాహకులు సర్టిఫికెట్లు అందజేశారు.

## గంగబండతండాలో ఉద్రిక్తత..
### యువకుడు మృతితో పోలీసులు అలర్ట్..
### ఇరుపక్షాల వారికి సర్దిచెప్పిన పోలీసులు..



పాలేరు మార్చి 21 ( ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండలంలోని గంగబండతం డాలో కొద్ది గంటల పాటు ఉద్రిక్తత ఏర్పడింది. ఓ యువకుడు మృతి చెందడంతో పలువురిని అనుమానిస్తూ ఆ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో పాటు ఆందోళన చేస్తామని బంధువులు చెప్పడం తో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ గ్రామంలో బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకు న్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే గంగబండ తండాకు చెందిన బానోతు కోట్యా, సీతమ్మ దంపతుల కుమారుడు బానోతు ఉపేందర్(25) గత కొద్ది రోజులు క్రితం ఎలుకలు ముందు తాగి అస్వస్థతకు గురైయ్యాడు. వెంటనే బంధువులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కొద్ది రోజుల పాటు చికిత్స పొందిన ఉపేందర్ శుక్రవారం మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు గ్రామస్థులపై అనుమానం వ్యక్తం చేస్తూ కూసుమంచి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చారు. వారి ఇంటి వద్ద శవంతో ఆందోళన చేస్తామని చెప్పడంతో కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు అప్రమత్తమై కుటుంబ సభ్యులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. అయినప్పటికి వారు వినలేదు. అంతే కాకుండా ఒకరి ఇంటిపై రాళ్ళతో దాడికి యత్నించినట్లు తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామంలో బందోబస్తు నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు తండాలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులతో చర్చలు జరిపారు. పోస్టుమార్టం రిపోర్టు అనంతరం తగు చర్యలు తీసుకుంటామని, న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని హామినివ్వడంతో ఉపేందర్ అంత్యక్రియలు పూర్తి చేశారు.



### కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ
# రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా పాదయాత్రలు
### -మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్,మార్చ్ 21:
(ప్రజా కలం ప్రతినిధి)
శుక్రవారం ఏఐసీసీ పిలుపు పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,మాజీ ఎమ్మెల్యే ఆరికల నర్సారెడ్డి, సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సంతోష్, నుడ చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జై బాపు జై భీం జై సంవిధన్ అనే కార్యక్రమం అందరి భవిషత్ కొరకు చేపట్టడం జరిగిందని, దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం కల్పించిన రాజ్యాంగాన్ని కాలరాస్తూ అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి నాయకుల తీరును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ తీసుకుంది అని, అందులో భాగంగా ఈ నెల 19వ తేదీన రాష్ట్రస్థాయిలో, ఈరోజు జిల్లా స్థాయిలో, 28వ తేదీ వరకు మండల స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశాలు నిర్వహించి గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజలకు అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం చేస్తుంది అని, రాజ్యాంగ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ పరిపాలన కొనసాగిస్తుందని దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత భారత పౌరులు అందరి పైన ఉంది అని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక పనులను ఎండగాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరే వేసే విధంగా పాదయాత్రలు కొనసాగాలని మండల అధ్యక్షులకు కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ నాయకులు తమ సమయాన్ని కేటాయించి ప్రజలకు రాజ్యాంగ విలువలు అందించే విధంగా అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేరవేసే విధంగా ప్రతి మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం అనేది కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎంతో ముఖ్యమైనది అని, రాజ్యాంగ పరిరక్షణ అనేది మన బాధ్యత అని రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేయడం ద్వారా దేశంలో బిజెపి చేస్తున్న కుట్రలు ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని, అదేవిధంగా గ్రామ గ్రామాన క్షేత్రస్థాయిలో పాదయాత్రలు చేస్తూ ప్రజలకు వద్దకు వెళ్లడం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వాటిని పరిష్కరించే విధంగా దోహదపడడానికి ఉపయోగపడుతుంది అని అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా తరువాత కాంగ్రెస్ నాయకులకు ప్రజలకు మధ్య వచ్చిన కొంత దూరాన్ని తగ్గించే విధంగా పాదయాత్ర ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు కావున ప్రతి మండలంలో ఈ నెల 28వ తేదీ వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో అన్నిటికంటే ముందు నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ రూరల్ బాల్కొండ నియోజకవర్గంలో ఈ కార్యక్రమము పూర్తిచేసే విధంగా కంకణ బద్ధులమై పని చేయాలని ఆయన అన్నారు. నిజామాబాద్ రూరల్ బాల్కొండ నియోజకవర్గంలోని అందరూ నాయకులను సమన్వయపరుస్తూ అందరితో మాట్లాడుతూ కార్యక్రమాన్ని పూర్తి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి,ఆర్మూర్ ఇంచార్జి వినయ్ రెడ్డి,ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ ఏబీ శ్రీనివాస్,పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి,ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,మాజీ పీసీసీ కార్యదర్శి రం భూపాల్,మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,రాష్ట్ర (ఎన్ ఎస్ యు ఐ)ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా ఫిషర్మాన్ అధ్యక్షులు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు అవెజ్ ఖాన్,ఈసా, సుమన్,సాకినాల శివ కుమార్, పి గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,వివిధ మండలాల అధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# అంబేద్కర్ ఆశయ సాధన కోసమే ఒకే దేశం.. ఒకే ఎన్నిక



## విద్యార్థులకు ట్రాఫిక్ సమస్య ఉండకుండా జాగ్రత్తలు పాటించిన ట్రాఫిక్ పోలీసులు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) పదవ తరగతి పరీక్షలు సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు ఉండకుండా ట్రాఫిక్ పోలీసులు జాగ్రత్తలు పాటించారు. శుక్రవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులు సకాలంలో వారి వారి పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం కోసం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా అల్వాల్ ట్రాఫిక్ పోలీసు ఇన్స్పెక్టర్ ఏ నాగరాజు ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 15 పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పరీక్ష వ్రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ విషెస్ తెలుపుతూ సిబ్బంది తమ చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని విద్యార్థుల మనో ధైర్యం పెంచడం కోసం విషెస్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు అల్వాల్ ట్రాఫిక్ పోలీసు వారిని అభినందించారు.



## ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ తో జరిగిన యూనియన్ ఇంట్రడక్షన్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల ఎచ్ఎంటి కంపెనీ జిఎం.రాజ బాబు, జెజిఎం షాహిన్, ఎచ్ ఆర్ కార్తీక్ లతో జరిగిన యూనియన్ ఇంట్రడక్షన్ సమావేశంలో యూనియన్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యూనియన్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం యూనియన్ లీడర్స్ కార్మికులతో కలిసి ఎచ్ఎంటి కంపెనీని పర్యవేక్షించి.. కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యూనియన్ లీడర్స్ కార్మికులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... కార్మికుల సమస్యలను ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కార్మికుల సమస్యల పట్ల ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ సభ్యులు సానుకూలంగా స్పందించి, కార్మికుల సమస్యలు త్వరగా పరిష్కారించడానికి హామీ ఇచ్చారని అన్నారు. రిటైర్మెంట్ కార్మికుల బకాయిలపై కూడ చర్చించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్, రతన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.లక్ష్మణ్ జి, జెయింట్ సెక్రెటరీ నరసింహ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు, ట్రెజరర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు..



## చికెన్ షాప్ ను ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ వాసులు ఎండి జాహిద్ కైలాష్ హీల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న చికెన్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, సయ్యద్ షఫీ, ఎండి గఫ్ఫార్, అజయ్ , 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ గా అవిజ జేమ్స్ ఏకగ్రీవం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) దళిత సంఘాల ఐక్యవేదిక కుత్బుల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా డాక్టర్ ఆవిజే జేమ్స్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎల్లయ్య కాక, ప్రేమ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నుకున్న వారిలో ఎలక్షన్ కమిటీ పెద్దలు డాక్టర్ బూదాల అమర్ బాబు, యేసు రత్నం, ఆర్ సిద్దయ్య, భూదాల విజయభాస్కర్ కమిటీ పెద్దలందరి సమక్షంలో పై ముగ్గురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో దళితులను చైతన్యవంతం చేస్తూ ఒకతాటిపై నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. దళిత సమాజం అభివృద్ధికి తమ వంతు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గడ్డమీది అశోక్, ఏం సత్యనారాయణ. గట్టు అశోక్, నాగమయ్య, జానయ్య, కాటం దేవయ్య, బూరు రవి, జీజే.రత్నం, సాంబ, జెస్సి పాల్, తదితరులు పాల్గొన్నారు.



- జెమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి.....
- అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్ విధానాలు
- బిజెపి జిల్లా నాయకులు పాశం భాస్కర్ స్పష్టీకరణ

**యాదగిరిగుట్ట , మార్చి 21 ( ప్రజా కలం ప్రతినిధి )**

రాజపేట మండల కేంద్రం లోని గెస్ట్ హౌస్ లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమం యొక్క కార్యశాల ఏర్పాటు శుక్రవారం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా నాయకులు పాశం భాస్కర్ గారు పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణ కోసం మాజీ రాష్ట్రపతి రాం నాధ్ కోవిధ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పదం లో ముందుకు పోతుంది అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ అనుకూల కార్యక్రమాలకు ఎప్పుడు వ్యతిరేకంగా ఉంటుంది అన్నారు. అంబేద్కర్ కూడా జమిలి ఎన్నికలతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అని విశ్వసించే వారు అని అన్నారు. దేశ స్వాతంత్రం తర్వాత జరిగిన ఎన్నికలు జమిలి పద్ధతి లోనే జరిగేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అధికార దాహం తో ఆ జమిలి వ్యవస్థను విచ్చినం చేసారని తెలిపారు. పార్టీలకి అతీతంగా జమిలి ఎన్నికల పైన ఉన్న సందేహాలు నివృతం చేయాలని సూచించారు. వన్ నేషన్ వన్ ఎలెక్షన్ తో దేశం ఆర్థిక పురోగతిని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన జరగగా మేకల రమేష్ మాట్లాడారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ చాపురం శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల నరసింగరావు, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి , బిజెపి ఎస్టి సెల్ రాష్ట్ర నాయకులు బుక్యా శ్రీను నాయక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్య దాచేపల్లి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి, రాజం నగేష్ యాదవ్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, మండల బీసీ మోర్చా అధ్యక్షులు కాకళ్ల నవీన్, బీజేవైఎం మండల అధ్యక్షులు మార్క శివ, దిడ్డి సత్యనారాయణ, చిగుళ్ల బీరప్ప, జెన్నె సిద్ధులు, బిమాగాని శివ, బూరుగు వెంకట్, దండే సంపత్, రంగ నరేష్ గౌడ్, సంగెం వేణు, ఐరేని శ్రీధర్, పోచంగల్ల బాబు, ఉప్పరీ మల్లేశం, కోయ ఉపేందర్, బొమ్మగాని రవికుమార్, పిట్టల పోషయ్య, తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల బీజేపీలో చేరగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు.




## ఆకస్మికంగా తనిఖీ చేస్తు న్న కాంప్లెక్స్ హెచ్ఎం సట్టు జయంత.

**పిల్లల బంగారు భవిష్యత్తు, క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దేవే ప్రభుత్వ పాఠశాలలు**

యాదగిరిగుట్ట , మార్చి 21 ( ప్రజా కలం ప్రతినిధి)

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు క్రమశిక్షణ కల్గిన పౌరులుగా తీర్చిదిద్దేవే ప్రభుత్వ పాఠశాల అని రాజాపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సట్టు జయంత అన్నారు. శుక్రవారం నెమిల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజనం పరిశీలించి సంతృప్తి చెంది పలు



సూచనలు చేశారు. మెనూ ప్రకారం పౌష్టికహారం అందించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి రోజు పేద పిల్లలకు రాగి జావా, కోడిగ్రుడ్లు అందించేలా ప్రాధనోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకోవడం పట్ల అభినందించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమ్మిలిత విద్య తో పాటు రవాణాభత్యం, స్టైఫండ్, రీడర్ సదుపాయాలు, సహాయాపకారణాలు ప్రభుత్వము అందిస్తుందన్న విషయాల పై అవగాహన కల్పించినారు. రికార్డులను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నెమిల ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ ఉపాధ్యాయులు మమత, భార్గవి, రజిత, సుజాత క్లస్టర్ రీసోర్స్ పర్సన్ జమాల్పురం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తో గుర్తుతెలియని వ్యక్తి మృతి





**శామీర్ పేట / మార్చి 21 ( ప్రజా కలం ప్రతినిధి ) :**

గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తూంకుంట లోని వెంకటేశ్వర కాలనీలో గత వారం రోజులుగా ఒక గుర్తు తెలియని, మతిస్థిమితం లేని వ్యక్తి చొక్కా, చెప్పులు లేకుండా ఒక వ్యక్తి సంచరిస్తున్నాడు. అతని వివరాల కోసం కాలనీవాసులు విచారించగా అతనికి మతిస్థిమితం లేనందున అతను తెలుపలేదని కాలనీవాసులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో వెంకటేశ్వర కాలనీలో ఒక ఓపెన్ ప్లాటులో అతను చనిపోయి ఉన్నాడని కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఆ స్థలానికి చేరుకొని కాలనీవాసులను విచారించగా అతను గత వారం రోజుల నుండి తిండి నీరు లేక వడదెబ్బ వలన చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారన్నారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలి

మేడ్చల్ జిల్లా / కలెక్టరేట్, మార్చి 21 ( ప్రజా కలం ప్రతినిధి ): శుక్రవారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం. దుండిగల్ మండలంలోని మల్లంపేట లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్షలు వ్రాయడాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు సౌకర్యాలు ఉన్నాయా అని ఎంఈఓను అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని కలెక్టరు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని కలెక్టరు తెలిపారు. అదే విధంగా స్కూలులో ఎంత మంది విద్యార్థులున్నారని, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబులు ఉన్నాయా అని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. దుండిగల్ మండలంలో మొత్తం ఎన్ని ఉన్నత పాఠశాలలు ఉన్నాయని అడిగారు. కంప్యూటర్ ల్యాబ్ ను రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసారని ఎంఈఓ తెలుపగా, ఎన్ని కంప్యూటర్లు ఉన్నాయని, ఇన్ స్ట్రక్టర్ ఉన్నారా అని అడిగారు. విద్యార్థులకు కంప్యూటర్ క్లాసులు ఏవిధంగా నిర్వహిస్తున్నారని కలెక్టరు ప్రశ్నించగా, వారానికి రెండు క్లాసుల చొప్పున ప్రతి సెక్షన్ వారికి కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తున్నామని ఎంఈఓ బదులిచ్చారు. అనంతరం శామీర్ పేట మండలంలోని తూంకుంటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టరు సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్షలు వ్రాయడాన్ని కలెక్టరు తనిఖీ చేసారు. కలెక్టరు స్కూల్ యాజమాన్యాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో దుండిగల్ తహాసీల్దారుస మతీన్, శామీర్ పేట తహాసీల్దారు యాదగిరిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## పరీక్ష సెంటర్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్సై అనిల్ కుమార్.

### విద్యార్థులను చెక్ చేసి సెంటర్లోకి పంపుతున్న ఎంఈఓ చందా రమేష్ బృందం

### పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఫ్లయింగ్ స్క్వాడ్ నాగవర్ధన్ రెడ్డి బృందం



యాదగిరిగుట్ట, మార్చి 21 ( ప్రజా కలం ప్రతినిధి )

రాజపేట మండలంలోని మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను మొదటిరోజు శుక్రవారం తెలుగు పరీక్ష సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ నాగవర్ధన్ రెడ్డి బృందం ఆకస్మికంగా సందర్శించారు. నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాజపేట ఎస్సై అనిల్ కుమార్ రఘునాథపురం రాజపేటలోని పరీక్షా కేంద్రాల పరిసరాలను పోలీసు బృందంతో కలిసి పరిశీలించారు. పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గుర్తు చేశారు. ఓడు పరీక్షా కేంద్రాలలో ఇద్దరు బాలికలు గైర్హాజరైనట్లు ఎంఈఓ చందా రమేష్ తెలిపారు. అందులో ఒకరు ఇటీవల మృతి చెందాగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరీక్ష రాసేందుకు సెంటర్ లోకి వెళుతున్న సమయంలో ప్రతి విద్యార్థిని ఎంఈఓ చందా రమేష్ బృందం చెక్ చేశారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

భూధాన్ పోచంపల్లి, మార్చ్ 21, (ప్రజా కలం ప్రతినిధి)

మండల పరిధిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 155 మంది, కృష్ణవేణి పాఠశాలలో 187 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మందికి 219 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు.

## చేనేతకారుల పనితీరు అద్భుతం

భూదాన్ పోచంపల్లి 21, ( ప్రజా కలం ప్రతినిధి: )

చేనేత వస్త్రాలు ఆకట్టుకుంటున్నాయని చేనేత కళాకారులు అద్భుతమైన వస్త్రాలు తయారు చేస్తున్నారని ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులు ప్రశంసించారు. హైదరాబాద్ లోని జె.డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీకి చెందిన 120 మంది విద్యార్థుల బృందం శుక్రవారం పోచంపల్లిని సందర్శించారు చేనేత వస్త్రాన తయారీ విధానాన్ని దగ్గరుండి పరిశీలించారు. క్షేత్ర పర్యటన ద్వారా అనేక విషయాలు తెలుసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అధ్యాపకులు దిశా, ప్రియాసిమన్, శ్వేత పాల్గొన్నారు.



# పోచంపల్లి మండలంలోని బర్డ్ ఫ్లూ కలకలం

## తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ను కలిసిన ఓయూ జేఏసీ చైర్మన్



హైదరాబాద్, మార్చి 21 (ప్రజాకలం ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ విడుదల చేసిన సర్కులర్ ఉపసంహరించుకోవాలి అని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటుకల పురుషోత్తంని గురువారం తన కార్యాలయంలో ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజాస్వామ్యబద్ధమైన విద్యార్థి నిరుద్యోగ శాంతియుత నిరసనలకి వ్యతిరేఖంగా ఓయూ రిజిస్ట్రార్ విడుదల చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకునే విధంగా కృషి చేయాలని ప్రొఫెసర్ పురుషోత్తం ని కోరారు.



ముఖ్యమంత్రిని కలిసిన రాపోలో జయప్రకాశ్






భూదాన్ పోచంపల్లి మార్చ్ 21, (ప్రజా కలం ప్రతినిధి)

మండల పరిధిలోని దోతిగూడెం గ్రామం నందు తేదీ శుక్రవారం రోజున శ్రీనివాస పౌల్ట్రీ ఫామ్ పి సుదర్శన్ రెడ్డి గారి పౌల్ట్రీ ఫామ్ లో 500 కోళ్లు ఆకస్మాత్తుగా మృతి చెందినవని, వెంటనే పౌల్ట్రీ ఫార్మ్ ఓనర్ సుదర్శన్ రెడ్డి పివిసి పోచంపల్లి డాక్టర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడం జరిగింది . వెంటనే డాక్టర్ గారు స్పందించి పౌల్ట్రీ ఫార్మ్ ను విసిట్ చేసి చనిపోయిన కోళ్లను పరీక్షించి, అందులో ఒక నాలుగు కోళ్లను వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ కి తదుపరి వ్యాధి నిర్ధారణ కొరకు పంపడం జరిగింది. స్టేట్ లెవల్ ఇన్స్టిట్యూట్ వాళ్లు నేషనల్ లెవెల్ హై సెక్యూరిటీ అనిమల్ డిసీస్ భూపాల్ మధ్యప్రదేశ్ స్టేట్ కి ఈ చనిపోయిన కోళ్ల శాంపుల్స్ ని తదుపరి వ్యాధి నిర్ధారణ కోసం మధ్యప్రదేశ్ భోపాల్ పంపడం జరిగింది. ఈ ల్యాబ్ వారు వి బి ఆర్ ఐ ఇన్స్టట్యూట్ పంపించిన శాంపుల్స్ ని టెస్ట్ చేసి బర్డ్ ఫ్లూ పాజిటివ్గా కన్ఫర్మ్ చేయడం జరిగింది. కన్ఫర్మ్ చేసిన తర్వాత తదుపరి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి డైరెక్టర్ తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ కు బర్డ్ ఫ్లూ పాజిటివ్ రిపోర్ట్ పంపించి నెక్స్ట్ చేయవలసిన నివారణ చర్యలు శాస్త్రీయ పద్ధతి ప్రకారం చేయమని ఆదేశించడం జరిగింది. తదుపరి డైరెక్టర్ గారి నుంచి వచ్చిన రిపోర్టు ప్రకారం కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ యాదాద్రి భువనగిరి గారికి చూపించి వారి నోటిఫికేషన్ ద్వారా శుక్రవారం నాడు పి. సుదర్శన్ రెడ్డి పౌల్ట్రీ ఫార్మ్ ని సందర్శించి, మొదట పౌల్ట్రీ ఫామ్ లో ఉన్న కోళ్ళని మొత్తం లెక్కించి,తర్వాత వాటిని చంపడం జరిగింది, మరియు పౌల్ట్రీ ఫామ్ లో ఉన్న గుడ్లను, పౌల్ట్రీ ఫీడ్ ని లెక్కించి ప్రొసీజర్ ప్రకారం డిస్పోస్ చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాం మొత్తం డాక్టర్ పి. జానయ్య,జిల్లా పశువైద్యాధికారి యాదాద్రి భువనగిరి గారి ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్స్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ మరియు ఇతర పశువైద్య సిబ్బంది మొత్తం 32 రాపిడ్ రెస్పాన్స్ టీములుగా ఏర్పడి ఈ ప్రోగ్రామ్ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, రెవిన్యూ డిపార్ట్మెంట్ సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది మరియు పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులూ...

# కాస్త ఇటు చూడరూ...

### - ప్రధాన రహదారి పై ప్రవహిస్తున్న మురికి నీరు....

ఎల్లారెడ్డి మార్చ్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టిన పనులలో డ్రైనేజీలు ధ్వంసమయ్యాయి. దీంతో మురికి నీరు రోడ్డుపైనే దుర్గంధ భరితమైన నీరు ప్రవహిస్తుంది. పట్టణంలోని ఫైర్ స్టేషన్ ఎదురుగా దేవి హాస్పిటల్ ముందు డ్రైనేజీ పైప్లైన్లు ధ్వంసం కావడంతో దాని నుండి వచ్చే వాసన కు అటు వైపు వెళ్లాలంటేనే ముక్కు మూసుకొని ఊపిరి బిగపట్టి వెళ్ళవలిసి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ పైపులు పగిలినప్పటికీ వాటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక పోవడంతో రోడ్డు పైననే మురికి నీరు ప్రవహిస్తుంది. రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులు కూడా మురికి నీరు నుండి వచ్చే దుర్వాసనకు కష్టమర్లు రాక వ్యాపారపరంగా చాలా నష్టాలు అనుభవిస్తూనామని వాపోతున్నారు.





అంతేగాక రోడ్డుపై నుండి వెళ్లే వాహనదారులు, పాద చారులు డ్రైనేజి నుండి వచ్చే దుర్గంధవాసనకు భరించలేక అటువైపుగా వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ అధికారులు డ్రైనేజి నీరు వెళ్ళడానికి తాత్కాలిక ఏర్పాట్లు చేసి ఇటు వ్యాపారులకు అటు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...



ఎల్లారెడ్డి మార్చ్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మండలంలోని రుద్రారం, కళ్యాణి, అడవి లింగాల తండా, శివ్వాపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమొల్ల సాయిబాబా, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు నాగం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా సాగర్, రేపల్లెవాడ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి మార్చి 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్, రేపల్లివాడ గ్రామాల్లో శుక్రవారం రూ. 15 లక్షలు, రూ. 5 లక్షల చొప్పున రెండు చోట్ల ఎన్ఆర్ఈజీఎస్



నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులతో కలిసి ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్మోహన్రావు ప్రత్యేక చొరవతో ఆయా గ్రామాలకు సిసి రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని గుత్తెదారులకు ఆయన సూచించారు. తమ గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్న సాగర్, రేపల్లెవాడ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### - మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం



ఎల్లారెడ్డి మార్చ్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన పదవ తరగతి తెలుగు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సెంటర్లలో కలిపి 703 విద్యార్థులకు గాను 703 విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 238, మోడల్ స్కూల్ 216, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 249 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ రోజు పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేయడం జరిగిందన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ శ్రీనివాస్ రావు



ఎల్లారెడ్డి మార్చ్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం స్థానిక డిఎస్పి ఎస్. శ్రీనివాస్ రావు పరిశీలించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన సిఐ, ఎస్ఐ లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు పోలీసులతో పటిష్టమైన నిఘా ఉంచుతున్నామ న్నారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా మంచిగా చదివి పరీక్షలు రాయాలని సూచించారు. ఆయన వెంట సిఐ రవీందర్ నాయక్, ఎస్ఐ మహేష్, పలువురు పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారు.



## మొదటి రోజు ప్రశాంతంగా పది పరీక్షలు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 21.

రాయపోల్ మండలంలో శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మండలంలోని రెండు పరీక్ష కేంద్రాల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయన్నారు. మొత్తం 411 మంది విద్యార్థులకు గాను 409 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. బేగంపేట్ పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షకు గైరాజర్ అయ్యారు, రాయపోల్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రంలోని ఒక విద్యార్థి గైరాజర్ అయ్యారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రభుదాస్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.



## నూతన అధ్యాపకులకు ఘన సన్మానం

ఎల్లారెడ్డి మార్చ్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నియమితులైన పలువురు అధ్యాపకులకు శుక్రవారం తోటి అధ్యాపకులు ఘనంగా సన్మానం చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ నిజాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు నూతనంగా వచ్చిన హిస్టరీ అధ్యాపకులు శశికుమార్, ఎకనామిక్స్ అధ్యపకురాలు హరిక, వృక్ష శాస్త్ర అధ్యాపకులు రాకేష్, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు బానోత్ సుమన్ లను శాలువాలతో ఘనంగా సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సతీష్ కుమార్, విశాల, రమేష్, రాములు, నాగయ్య, అహ్మద్ హుస్సేన్, బూదయ్య, శ్రీనివాస్, రహీమ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాల పైన అవగహన సదస్సు




ఎల్లారెడ్డి మార్చి 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం గ్రామ సంఘాల అధ్యక్షులు, వివోఏలకు మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాల పైన అవగహన కార్యక్రమం నిర్వహించినట్లు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషుల అక్రమ రవాణా అనేది నేరం అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగి పోతున్నందున గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు అందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. జీవోఏలు గ్రామాల్లో జరిగే మహిళా సంఘాల సమావేశాల్లో సభ్యులకు ఈ విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ నెంబర్ 23/1,భారత న్యాయ సంహిత లోని సెక్షన్ 96,సెక్షన్ 140,సెక్షన్ 143,మరియు అనైతిక అక్రమ రవాణా (ITPA )యాక్ట్ 1956లోని సెక్షన్ 4,5,6,7గురించి మరియు ఫోక్సో యాక్ట్ 2012 గురించి వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం ప్రసన్న రాణి, సీసీ లు సుజాత, గోపాల్, శ్రీను, రవి, సంధ్య, సావిత్రి, అకౌంటెంట్ మహేష్ తో పాటు మండలం లోని అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు, వివో ఏలు పాల్గొన్నారు

## అడివి లింగాలలో ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు...

ఎల్లారెడ్డి మార్చ్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని అడివి లింగాల గ్రామంలో శుక్రవారం సాయంత్రం నల్ల పోచమ్మ అమ్మవారికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు.



నూతన వస్త్రాలు ధరించి అందంగా అలంకరించిన బోనాలను మహిళలు నెత్తిన పెట్టుకొని తమ తమ ఇళ్ల నుండి భాజా భజంత్రీల మధ్య ఊరేగింపుగా గ్రామ పొలిమేరలోని నల్ల పోచమ్మ ఆలయం వరకు వెళ్లారు. అనంతరం ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు నిర్వహించి అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పాడిపంటలు బాగుండాలని, గ్రామంలోని ప్రజలంతా పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తూలతూగేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ వెంటనే పెంచాలి

- 15 నెలలు గడుస్తున్నా కానీ పెన్షన్ పెంపు ఊసే లేదు.
- కాంగ్రెస్ ప్రభుత్వానికి దివ్యాంగులు అంటే చిన్న చూప
- పెన్షన్ పెంచని యెడల రాష్ట్రంలో ఎక్కడికక్కడ రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తాం
- టీజీడీజెఏసి గౌరవ అధ్యక్షులు దండు శంకర్, అధ్యక్షుడు చిట్టెల సంపత్



గజ్వేల్:21 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు దండు శంకర్, అధ్యక్షుడు చిట్టెల సంపత్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దివ్యాంగులకు రూ.4016 పెన్షన్ ను రూ. 6016 కు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దివ్యాంగులు అంటే ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట నిలబెట్టుకొని దివ్యాంగులకు పెన్షన్ పెంచడం జరిగింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పెన్షన్ ను పెంచకుండా కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు పింఛన్ పెంచని యెడల రాష్ట్రంలో ఎక్కడికక్కడ రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిజిడిజెఎసి గౌరవ సలహాదారులు బొంగోని శ్రీశైలం, ఉపాధ్యక్షులు కేమ్మసారం అశోక్, అరికెలా సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి అంజయ్య, కోశాధికారి గూడూరు బాబు మహిళా విభాగం అధ్యక్షులు లావుడ్య సరిత, ప్రధాన కార్యదర్శి బాలమణి తదితరులు పాల్గొన్నారు.


# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను


## వైద్యుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



గజ్వేల్:21 మార్చి ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ జిల్లా దవఖాన సూపర్డెంట్ డాక్టర్ అన్నపూర్ణ సూచించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో సిఏఎస్ (గైనకాలజీ), సిఏఎస్( జిడిఎంఓ), నంగునూరు సిహెచ్ సిలో సి ఏ ఎస్ ( ఆర్థోపెటిక్), జిల్లా ఆసుపత్రిక గజ్వేల్ లో సిఏఎస్( జిడిఎంఓ), సిహెచ్ సి లో సిఏఎస్( జిడిఎంఓ), పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయా పోస్టులకు అర్హత గల అభ్యర్థులు ఈనెల 26వ తేదీలోగా గజ్వేల్ జిల్లా ఆసుపత్రి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ నరసయ్యకు వినతి పత్రం అందజేత

గజ్వేల్:21 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని ప్రజ్ఞాపూర్ లో నీటి సమస్య తీవ్రంగా



ఉండడం వల్ల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య కు నీటి సమస్య త్వరగా పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మర్కంటి కనకయ్య , నాలుగో వార్డ్ అధ్యక్షుడు ఎక్కల దేవి కనకరాజు యాదవ్, 16 వార్డ్ అధ్యక్షులు డాకని బిక్షపతి, నాయకులు మన్నే వెంకటేష్, సాయిబాబా, కుర్రే మహేందర్ రెడ్డి, ఎల్ల శ్రీనివాస్, విట్టల్ , కోపరేట్ డైరెక్టర్ మల్లేశం గౌడ్, తుమ్మ శ్రీనివాస్, డాక్టర్ రాజు, క్యాసారం కృష్ణ, ఉపేందర్, ప్రభు, షరీఫ్, యాకూబ్, బాల్రాజ్, సురేష్, రామచంద్రం, కిషన్ తదితరులు పాల్గొన్నారు



## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 21.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్ర గాయాలైన వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామ పరిధిలోని గుర్రాలసోఫా వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా చేగుంట మండలం కసాన్ పల్లి గ్రామానికి చెందిన లింగ రమేష్ (39) వ్యవసాయం, సెంట్రింగ్ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఇంటి వద్ద నుంచి ప్రతిరోజు గజ్వేల్ పట్టణానికి సెంట్రింగ్ కూలి పనికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుంటాడు. దానిలో భాగంగానే గురువారం ఉదయం గజ్వేల్ పట్టణానికి సెంట్రింగ్ కూలి పనికి తన ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అదే రోజు పని ముగించుకుని సాయంత్రం తన ఇంటికి వెళ్లే క్రమంలో సుమారు సాయంత్రం 7:30 గంటల ప్రాంతంలో రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామ పరిధిలోని గుర్రాలసోఫా సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో రమేష్ తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ సంఘటన గమనించిన స్థానికులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు వచ్చేన వెంటనే హుటాహుటిన చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు రమేష్ అప్పటికే మృతి చెందాడని ధ్రువీకరించారు. మృతుడి భార్య లింగ లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షున్ని కలిసిన బీజేవైయం నేతలు



ఇబ్రహీంపట్నం మార్చ్ 21 (ప్రజా కలం) -భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాంభూపాల్ రెడ్డిని ఇబ్రహీంపట్నం బీజేవైయం నాయకులు నగరంలోని ఆయన నివాసంలో కలిసి శుక్రవారం ఘనంగా సన్మానించారు.బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు సురంపల్లి రూపక్ సాగర్,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీజేవైయం ఉపాధ్యక్షులు మదుపోజు భారత్ చారిలు ఆయన్ను సన్మానించి జిల్లా అధ్యక్షుడుగా నియమితులైనందుకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేవైయం నేతలు మాట్లాడుతూ..జిల్లాతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని తెలిపారు.



## రెండు గ్రామాల మధ్య నీటి విషయాన్ని పరిష్కరించిన - సిఐ లతీఫ్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 21.

రాయపోల్ మండల పరిధిలోని ముంగిసపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల మధ్య ఉన్న ఎలమ్మ చెరువు వద్ద నీటి విషయంలో ఇరు గ్రామాల రైతులకు గత నాలుగు రోజుల నుండి వివాదం కొనసాగుతుంది. ఇట్టి విషయంలో ఇరు గ్రామాల రైతులు ఒప్పందం కుదరకపోగా బుధవారం రోజున రెండు గ్రామాల రైతులు రాయపోల్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. రాయపోలు ఎస్సై రఘుపతి రెండు గ్రామాల రైతులతో మాట్లాడిన రైతులు వినకపోగా శుక్రవారం రోజున ఇట్టి విషయంలో తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి శుక్రవారం రెండు గ్రామాల రైతులతో మాట్లాడిన అనంతరం ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి లింగారెడ్డిపల్లి గ్రామ రైతులకు వ్యవసాయానికి నీళ్లు అందించే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామసాగర్ రైతులు, లింగారెడ్డిపల్లి రైతులు, అంకిరెడ్డిపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం...



ఎల్లారెడ్డి మార్చ్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. మొన్నటి వరకు పగటి పూట అధిక ఉష్ణోగ్రతతో ఎండ వేడిమికి ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులకు గురికాగా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి కాస్త ఊరట చెందారు. కాగా మరో రెండు రోజులపాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ అధికారులతో జొన్నలు కోస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎల్లారెడ్డి మండల వ్యాప్తంగా సుమారు 700 కు పైగా ఎకరాల్లో రైతులు జొన్న పంటను సాగుచేశారు. ప్రస్తుతం అది కోతదశకు చేరుకుంది. తమ చేతికి వచ్చిన పంట చెడిపోతుందని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించిందని చెప్పవచ్చు.



## మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 21.

దౌల్తాబాద్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, సైబర్ ఆదరిత నేరాలపైన, మహిళల పై జరిగే లైంగిక వేధింపులు మొదలగు అంశాల పైన గ్రామసంఘ అధ్యక్షురాలకు, వివోఏలకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దౌల్తాబాద్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ దీప్ కుమార్ చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగినది. సైబర్ నేరాలు జరిగినట్లయితే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మహిళల కొరకు షీ టీంల సేవలు ఉపయోగించుకోవాలని చెప్పడం జరిగింది. సమాజంలో ధైర్యంగా ఉండాలని లైంగిక వేధింపులు ఉన్నట్లయితే తమ దృష్టికి తేవాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి సైబర్ ఆదరిత నేరాల గురించి మహిళా సంఘ సభ్యులందరికీ శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎస్సై, ఏపిఎం యాదగిరి, సీసీలు వివోఏలు, మండల సిబ్బంది, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది.




## అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు పై అవగాహన సదస్సు

### జిల్లా వ్యవసాయ అధికారి రాధిక

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 21.

రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అధిక సాంద్రత పత్తి సాగు పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక హాజరై మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం మరియు మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్ (చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు, రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా.నల్కర్, కీటక శాస్త్ర నిపుణులు డా.రవి, అగ్రానమీ శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి రైతులకు అధిక సాంద్రత ప్రత్తి సాగు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి ఆర్.నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రజిత, కవిత, ప్రవీణ, కె వి కె యంగ్ ప్రొఫెషినల్స్, రాశి విత్తన బృందం, రైతులు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## శ్రీ స్వర్ణగిరి కాంచీపురం సిల్క్ షోరూమ్ ఘనంగా ప్రారంభం

### ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సినీనటి హనీ రోజ్

హస్తినాపురం,మార్చి 21(ప్రజా కలం):

హస్తినాపురం బి.ఎన్.రెడ్డి మెయిన్ రోడ్‌లో శ్రీ స్వర్ణగిరి కాంచీపురం సిల్క్స్ షోరూమ్ ను సినీనటి హనీ రోజ్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా హనీ రోజ్ మాట్లాడుతూ.. హస్తినాపురం వాసులకు ప్రఖ్యాత కాంచీపురం సిల్క్ వస్త్రాలు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని, ఈ షోరూమ్ విశిష్టమైన శారీస్, ట్రెండీ డిజైన్స్‌ను అందిస్తూ మంచి సేవలందించాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. శ్రీ స్వర్ణగిరి కాంచీపురం సిల్క్స్ షోరూమ్‌ను హస్తినాపురంలో ప్రారంభించడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మా షోరూమ్‌లో క్వాలిటీ, ట్రెండ్స్‌కు ప్రాధాన్యం ఇస్తామని, ప్రత్యేకించి పట్టు, డిజైనర్, హ్యాండ్లూమ్ శారీస్‌తో పాటు, మహిళల కోసం చుడీదార్స్, గాగ్రాస్, వెస్ట్రన్ వేర్, ఇండో వెస్ట్రన్ వేర్ అందుబాటులో ఉంటాయన్నారు. మెన్స్ & కిడ్స్ ఎత్నిక్ వేర్ కూడా మా షోరూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ?1,000 కొనుగోలుపై వెండి లేదా బంగారు నాణెం ఉచితంగా అందజేస్తామని నిర్వాహకులు ప్రకటించారు. ఈ షోరూమ్‌ను సందర్శించే కస్టమర్లు అధిక స్థాయిలో ఆఫర్లను పొందే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై, షోరూమ్‌ను పరిశీలించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## కొత్తపేటలో మిస్సమ్మ క్లాత్ షోరూం ఘనంగా ప్రారంభోత్సవం

కొత్త పేట,మార్చి21(ప్రజా కలం)

ఎల్బీనగర్ కొత్తపేట లో విక్టోరియా మెట్రో స్టేషన్ దగ్గరలో మిస్సమ్మ (మాది కాదు మనది )అనే క్యాప్షన్ తో ఏర్పర్చిన క్లాత్ షోరూంను యజమాని దిలీప్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్తపేటలో మిస్సమ్మ క్లాత్ షోరూంను ఏర్పరిచినందుకు చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ షో రూమ్ ని ఏర్పాటు చేయడం జరిగిందిని, ప్రారంభోత్సవం ఆఫర్ గా 15 వేల రూపాయల విలువ గల చీరలను కొనుగోలు చేసిన వారికి 1500 విలువ గల రెండు చీరలను, 5 గ్రాముల వెండిని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు దీనితో పాటుగా బ్రాంచీలు ఉన్నాయని తెలంగాణలో 6, ఆంధ్రప్రదేశ్ 3 బ్రాంచ్ లను ఏర్పరచామని ప్రజల సహకారంతో ఇంకొన్ని బ్రాంచీలతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిన్న వెలుగులు... నేడు చీకట్లు...

- ఎమ్మెల్యే ప్రారంభించిన మరుసటి రోజే కొన్నిచోట్ల వెలగని ఎల్ ఈ డి స్ట్రీట్ లైట్లు
- తహసిల్దార్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు ప్రధాన రహదారి మొత్తం చీకటిమయం
- ఓ గంట తర్వాత వీధిలైట్లను పునరుద్ధరించిన అధికారులు



ఎల్లారెడ్డి మార్చ్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలో డివైడర్ పై ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్ట్రీట్ లైటింగ్ ను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గురువారం రాత్రి ప్రారంభించారు. ఎల్ఈడి స్ట్రీట్ లైట్ల ప్రారంభోత్సవం అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రధాన రహదారిపై భారీగా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నాయి. ఇక్కడి వరకు అంతా బాగానే ఉన్నా.. మరుసటి రోజు అయిన శుక్రవారం రాత్రి డివైడర్ వెంబడి కొన్నిచోట్ల లైట్లు వెలగలేదు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు పూర్తిస్థాయిలో లైట్లు వెలగలేదు. అలాగే ఇక్కడ నుండి పోలీస్ స్టేషన్ వరకు మధ్య మధ్యలో కొన్ని చోట్ల లైట్లు వెలిగినప్పటికీ మరికొన్ని వెలగలేదు. దీంతో ప్రధాన రహదారి మొత్తం చీకటితో నిండుకుంది. ఇది చూసిన పట్టణ ప్రజలు నిన్నే ప్రారంభించారు ఈరోజే చీకట్లు ఇదేమి చోద్యమంటూ ముక్కున వేలేసుకున్నారు. అయితే ఓ గంట తర్వాత సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఎల్ఈడి స్ట్రీట్ లైట్లను సరి చేయడంతో రహదారి మొత్తం వెలుగులు నిండుకున్నాయి.





లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, నిన్న వెలుగుతున్న ఐమాక్స్ లైట్లు, నేడు లైట్లు వెలగక పోవడంతో చీకట్లలో పట్టణం.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి ఘన స్వాగతం పలికిన రాజగౌడ్

గజ్వేల్:21 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర కార్యక్రమం శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది పాదయాత్ర గజ్వేల్ చేరుకున్న సందర్భంగా స్థానిక రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షుడు లింగంగారి రాజగౌడ్ ఆధ్వర్యంలో నర్సారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజగౌడ్ మాట్లాడుతూ నర్సారెడ్డి చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర విజయవంతం కావాలని రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి నర్సిరెడ్డి కి ఘన స్వాగతం పలకడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గౌడ సంఘం నాయకులు జంగం రమేష్ గౌడ్, రేగొండ గౌడ్, నక్క రాములు గౌడ్, బలరాం గౌడ్, పంజాల రాజు గౌడ్, జంగం వెంకట్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

గజ్వేల్:21 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మహంకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం పురోహితులు నందబాల శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అనంతరం స్థానిక కూరగాయల రాంబాబు జన్మదినం సందర్భంగా మహా అన్న ప్రసాదం అందజేశారు, మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ తాజా మాజీ ఛైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని మహంకాళి అమ్మవారి ఆలయం భక్తుల కోరిన కోర్కెలు నెరవేర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి దుర్గా ప్రసాద్, బాలేష్, నాయకులు కొమరవెల్లి శంకరయ్య, ఏర్రం శ్రీనివాస్, రవీందర్, సంతోష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు



# ఫిర్యాదు అందితేనే బోర్డు చర్యలు?

## -లేదంటే మేము ఎం చేయలేము

## శిలాఫలకం పడగొట్టి, నాలాను ఆక్రమించి నిర్మాణాలు






**కంటోన్మెంట్ మార్చి 21 (ప్రజాకలం ప్రతినిధి):**
కంటోన్మెంట్ నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలు ఇదేచ్ఛగా కొనసాగుతున్నాయి.బోర్డు అధికారులు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని సైతం పడగొట్టి అక్రమ ఆకులు తమ నిర్మాణాలను ఇదేచిగా కొనసాగిస్తున్న సంఘటనలు వెలుగు చూశాయి. అక్రమ నిర్మాణాలకు అధికారులు ఒకవైపు చెక్ పెడుతూ వస్తున్న.. కొద్దిమంది అక్రమార్కులు మాత్రం తమ ఇష్టానుసారంగా నిబంధనలు తుంగలో తొక్కి తమదైన చలిలో నిర్మాణాలు చేపడుతూ బోర్డు ప్రభుత్వ భూములు నాలాలను కబ్జా చేస్తున్న వైనం. కంటోన్మెంట్ నియోజకవర్గం ఏడో వార్డులో స్థానిక సింది బేకరీ పక్కనే ఉన్న నాలా పై ఇలా నిర్మాణాలు చేపట్టిన బోర్డు అధికారులు ఎవ్వరు పట్టించుకోని పరిస్థితి. ఇలాంటి నిర్మాణాల పై అధికారులకు ఫిర్యాదు అందితేనే వాటి పై చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పడం ఈ మేరకు సమంజసము ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. బోర్డు పరిధిలో ఉన్న భూములను కాపాడాల్సిన అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రైవేటు వ్యక్తులకు ఆ భూములను అప్పనంగా అప్పగిస్తున్నారు. మరోవైపు పేదలు నివసించే ఏ వన్ భూముల్లో ఎటువంటి సౌకర్యాలు కల్పించే పరిస్థితి లేదని అధికారులు చెప్తున్నారు. నాలాను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వారి కళ్ళకు కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంతుచిక్కటం లేదని స్థానికులు చర్చించు కుంటున్నారు. ఈ శిలాఫలకంపై ఆనాటి బోర్డు సీఈవో సుజాత గుప్త, స్థానిక బోర్డు మెంబర్ భాగ్యశ్రీ పేర్లు కనిపిస్తాయి. శిలాఫలకాన్ని తొలగించి ఇక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టారు. శిలాఫలకాన్ని తొలగించి బోర్డును అవమానపరిచిన ఈ అక్రమార్కుని పై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది తెలియాల్సి ఉంది.

# బీబీనగర్ తహశీల్దార్ శ్రీధర్ సస్పెండ్

## - అధికారులు విధులు పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవు..

## - జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి/బీబీనగర్ మార్చి 21 ప్రజాకలం:బీబీనగర్ తహశీల్దార్ శ్రీధర్ ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు.శుక్రవారం ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో ఖాళీస్థలంలో ప్లాట్లు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాస్ బుక్ డేటా కరెక్షన్ ద్వారా పాస్ బుక్ జనరేషన్ కు బాధ్యులైన తహశీల్దార్ శ్రీధర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవన్నారు.



# శంషాబాద్ రాళ్లగూడ దొడ్డిలో దారుణం

**శంషాబాద్ , మార్చి 21 (ప్రజాకలం ప్రతినిధి):**
శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ దొడ్డిలో దారుణం జరిగింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం రాళ్లగూడ దొడ్డి వద్ద అక్రమ నిర్మాణం వద్ద పనికి వచ్చిన మేస్త్రి కూతురు పైకి దూసుకెళ్లిన సిమెంటు బస్తాలు లతో వచ్చిన టాటా ఆటో రెండు సంవత్సరాల కీర్తన పైకి దూసుకెల్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ నిర్మాణం తనది కాదు అంటూ ఓ రాజకీయ నాయకుడి పేరు చెప్పిన ఇంటి యాజమాని చిన్నారి మృతితో కన్నీరు మున్నీరుతో బాధతో కుటుంబ సభ్యులు ఆవేదన శివశంకర్ రేణుక తల్లిదండ్రులు మహబూబ్నగర్ జిల్లా నుంచి మరికల్ గ్రామ నివాసులు గా గుర్తించారు.గత కొంతకాలం నుంచి మేస్త్రి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున తల్లితండ్రులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన శంషాబాద్ పోలీసులు.

## రావిరాల రోడ్డుప్రమాదం లో ఒకరి మృతి మరొకరి పరిస్థితి విషమం



**మహేశ్వరం,మార్చి 21 (ప్రజాకలం ప్రతినిధి):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ రావిరాల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరు విషమంగా ఉందని సమాచారం హైదారాబాద్ నుండి రావిర్యాలకు వెళ్తుండగా ఏ సి సి ప్లాంట్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. కే టి ఏం బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు మూలమలుపు ఎక్కువ ఉండడంతో అదుపుతప్పి గోడను డి కొట్టిన బైకిస్ట్ ప్రమాదంలో ఒకరు మృతి మరొకరు సీరియస్ ఉంది వుటావుటన ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలం లోనే ఒకరు మృతి ఒకరి పరిస్థితి విషమం హాస్పిటల్ కి తరలింపు హాయత్ నగర్ కు చెందిన వారిగా గుర్తింపు పూర్తి వివరాలు సేకరిస్తున్న ఆదిభట్ల పోలీసులు

# ముఖ్యమంత్రి రేవంతన్న కరుణించవా మాపై దయ చూపవా

- మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపేవరకు ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం
- పార్టీల జెండాలు పక్కన ముకుమ్మడిగా అఖిలపక్ష నాయకులు ఉద్యమానికి సిద్ధమవుదాం
- కళాకారులతో జేపీసీ ఆధ్వర్యంలో ఆటపాట ధూమ్ దాం
- అమీర్పేట్ పద్మావతి గార్డెన్ లో సభ నిర్వహించిన జేపీసీ అఖిలపక్ష నాయకులు
- మహేశ్వరం జేపీసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి




**మహేశ్వరం, మార్చి 21 (ప్రజాకలం ప్రతినిధి):**
ముఖ్యమంత్రి రేవంతన్న కరుణించవా మాపై దయ చూపవా అంటూ మహేశ్వరం జేపీసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. మహేశ్వరం మండలం అమీర్ పేట్ పద్మావతి గార్డెన్లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్టు మహేశ్వరం జే ఏ సీ చైర్మన్ రఘుపతి అధ్యక్షతన వహించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు జెండాలు పక్కన పెట్టి అఖిలపక్ష సమావేశంలో శుక్రవారం రోజు ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కమ్యూనిస్టు పార్టీ నాయకులు బీఎస్పీ నాయకులు ఇతర మేధావులు రాజకీయ నాయకులు అందరూ మహేశ్వరం లో ప్రతి గ్రామం నుండి అన్ని పార్టీల మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్స్ ప్రతి ఒక్కరూ మహేశ్వరం అమీర్పేట్ పద్మావతి గార్డెన్లో అఖిలపక్ష సమావేశంలో పాల్గొనడం అందరూ ఒక తాటి పైకి రావడం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలను కూడా ఫోర్త్ సిటీలో విలీనం చేస్తూ మరొక ప్రత్యేక జీవో తెచ్చి మహేశ్వరంలో నాని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలన్నారు.

ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో కలిపేవరకు ఉద్యమాలు ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమాల ఉధృతం చేయుడానికి నిర్ణయించారు. ఈ నిర్ణయానికి అందరూ అన్ని పార్టీల నాయకులు అన్ని పార్టీల్లో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు అందరు కూడా పనిచేయాలని అన్నారు. తుమ్మలూరు, మోబత్ నగర్, ఆమనగల్ టీచర్ సిటీలో కలిపి అడుగు దూరంలో ఉన్న మహేశ్వరం ఫ్యూచర్ సిటీలో కలవకపోవడం బాధాకరమన్నారు. మహేశ్వరం శంషాబాద్ ఎయిర్పోర్ట్ కూతవేటు దూరంలో ఉన్న మహేశ్వరంను ఫీచర్ సిటీలో కలపకుండా ఎక్కడో ఉన్న ఆమనగల్లును కలపడం సరికాదని కాబట్టి అందరం ఒక నిర్ణయానికి వచ్చి మన మహేశ్వరం అభివృద్ధి కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం ఉద్యమానికైనా సిద్ధం కావాలి అని పార్టీలు జెండాలను పక్కనపెట్టి అందరం ఒక ఐక్యవేదిక ఏర్పాటు చేసి ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినిపించేలా ధూంధాం కార్యక్రమం నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీల ప్రధాన నాయకులు ఆ పార్టీ నాయకులపై ఒత్తిడి తీసుకొచ్చి ఫ్యూచర్ సిటీలో కలిపేలా ప్రయత్నం చేయాలన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం ఇన్చార్జి కేఎల్ఆర్ జేఏసీ ఆధ్వర్యంలో అందరికీ వినతి పత్రాలు ఇచ్చి మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపేలాగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల వారు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ రఘుపతి కోరారు. నాయకులు నుంచి సరైన స్పందన రాకపోతే ప్రతి ఒక్క గ్రామం నుండి పార్టీల జెండాలను పక్కనపెట్టి ఫ్యూచర్ సిటీ కోసం ప్రతి ఒక్క నాయకుడు కష్టపడి అవసరమైతే ఉద్యమాలకు ధర్నాలకు అరెస్టులకు వెనుకాడ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జెఏసి చైర్మన్ ఒత్తుల రఘుపతి ,సీనియర్ జర్నలిస్టు యాదగిరి రెడ్డి,కర్నాటి మనోహర్ మోహన్ రెడ్డి, మల్లేష్ యాదవ్. టి యాదయ్య. కే,, రాష్ట్ర బిజెపి నాయకుడు కడారి జంగయ్య యాదవ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రాజు నాయక్, యాదగిరి గౌడ్, నందిగావు నరసింహ, బీజేపీ నాయకులు మాధవచారి, మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, రాఘవేందర్ రెడ్డి, దత్తు నాయక్ ఆవుల యాదయ్య,హనుమ గళ్ళ చంద్రయ్య, మునగపాటి నవీన్,స్వర్ణ గంటి ఆనందం,సిపిఎం రవికుమార్,అందె నాయక్,లచ్చనాయక్, ఆంగోత్ గోపాల్ నాయక్, మోహన్ రెడ్డి, రవి నాయక్, సురేందర్ రెడ్డి, పందు నాయక్,రాయప్ప, కంది రమేష్,దోమ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు వివిధగ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరాని ఫ్యూచర్ సిటీలో కలిపే విధంగా కృషి చేయాలి

## మహేశ్వరం ఫ్యూచర్ సిటీ లో కలిపి విధంగా అసెంబ్లీలో ప్రస్తావన తీసుకురావాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డికి విజ్ఞప్తి చేసిన బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్

## వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్

**మహేశ్వరం,మార్చి 21 (ప్రజాకలం ప్రతినిధి):**
మహేశ్వరం మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగంది. ఈ సమావేశానికి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్ గార్ల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పటు చేయదలచిన ఫోర్త్ సిటీలో మహేశ్వరం మండలం నుండి కేవలం రెండు గ్రామలనే తుమ్మలూరు,మోహబ్బాత్ నగర్,కలిపిన విషయం పత్రికల ద్వారా తెలుసుకోవడం జరిగింది.కానీ ఇది ఏమాత్రం సమంజసం కాదు ఒకవేళ ఫోర్త్ సిటీలో కలపలనుకుంటే మహేశ్వరం మండలంలోని 31 గ్రామ పంచాయతీలను కలపాలని డిమాండ్ చేశారు.ఫోర్త్ సిటీలో కలపడానికి పూర్తిగా సహకరిస్తామని కలపని యెడల బి ఆర్ ఎస్ పార్టీ తరుపున పెద్దఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని అన్నారు.ఈ విషయమై స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని కలిసి ఫోర్త్ సిటీలో అన్ని గ్రామాలను కలిపే విదంగా మహేశ్వరం మండలం తరుపున ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరడం కోరారు. సబితా ఇంద్రారెడ్డి కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారని రాజు నాయక్ తెలిపారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com